


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

వైఎస్ఆర్ కడప


గురువారం 19 జూన్ 2025

పేజీలు - 08


## గండికోట పర్యాటక అభివృద్ధికి

# ప్రణాళికలు

**జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి**



**ఎర్రగుంట్ల - మేజర్ న్యూస్ :** ప్రపంచ పర్యాటక మ్యాపులో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్న గండికోట పర్యాటక అభివృద్ధికి ప్రణాళికలు రూపొంది స్తుండగా.. మరోవైపు ఒబేరాయ్ సంస్థ ఆతిధ్య సేవల కోసం సిద్ధమవుతోందని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి తెలిపారు. బుధవారం జమ్మలమడుగు నియోజకవర్గ పర్యటనలో భాగంగా.. గండికోట పర్యాటక కేంద్రంలో యోగాంధ్ర కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన.. జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి.. జమ్మలమడుగు ఎమ్మెల్యే సి. ఆదినారాయణ రెడ్డితో కలిసి.. సుప్రసిద్ధ ఒబేరాయ్ హెూటల్ నిర్మాణాని కి సంబంధించి కేటాయించిన స్థలాలను పరిశీలించారు. అనంతరం సమీపంలోని మైలవరం బోటింగ్ పాయింట్‌ను, అక్కడికి వెళ్లే మార్గాన్ని ఎమ్మెల్యేతో కలిసి పరిశీలిం చారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో అత్యంత ప్రాచీన చారిత్రక ప్రాచుర్యం పొందిన పర్యాటక ప్రాంతమైన "గండికోట పర్యాటక కేంద్రం" భవిష్య త్తులో ప్రపంచపర్యాటక రంగాన్ని శాసిస్తుందనడంలో అతిశయోక్తి మిగతా 2పేజీలో

## యోగాతో పరిపూర్ణ ఆరోగ్యం

జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి

గండికోటలో ఉత్సాహవంతంగా సాగిన పర్యాటక


ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే సి ఆదినారాయణ రెడ్డి



2లో

# పునర్విభజనలో..

# 9కి పెంపు?




**నియోజకవర్గాల పునర్విభజనకు లైన్‌క్లియర్**

**2026కి జనగణన పూర్తికాగానే ప్రక్రియ మొదలు**

**ఏపీలో 175 నుంచి 225కు పెంపునకు మార్గం సుగమం**

**జిల్లాలో అసెంబ్లీ స్థానాలు ఏడు నుంచి 9కి పెంపు**

**బద్వేల్, పులివెందులను చీల్చే అవకాశం**

**కడపను అర్బన్, రూరల్ ఏర్పాటు చేస్తారని చర్చ**

**మొదలైన ఊహగానాలు.. రాజకీయ అంచనాలు**

కడప బ్యూరో - మేజర్‌న్యూస్

ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్థానాలు 175 నుంచి 225కు పెంపునకు మార్గం సుగమమైంది. దేశంలో జన గణన చేపట్టడానికి అనుమతిస్తూ కేంద్రం గెజిట్ నోటీఫికేషన్ జారీ చేసింది. జన గణన వచ్చే ఏడాది పూర్తి కానుంది. కొత్త జనాభా లెక్కల ఆధారంగా దేశ వ్యాప్తంగా లోక్‌సభ స్థానాలు.. శాసనసభ స్థానాల పునర్విభజన ప్రక్రియను ఎన్నికల సంఘం చేపట్టనుంది. ఇందులో భాగంగానే ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్థానాలను పెంచుతూ నియోజకవర్గాల పునర్విభజన చేపట్టనుంది. వైయస్ఆర్ కడప జిల్లాకు సంబంధించి ప్రస్తుతం ఉన్న ఏడు అసెంబ్లీ స్థానాలు 9కి పెరిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. బద్వేల్ నియోజక వర్గంలోని కొంత భాగంతో పోరుమామిళ్ళ కేంద్రంగా కొత్త నియోజక వర్గం, అదేవిధంగా పులివెందుల నియోజక వర్గాల్లో కొన్ని మండలాలతో వేంపల్లి కేంద్రంగా కొత్త నియోజక వర్గం ఏర్పాటు, కడపను అర్బన్, రూరల్ నియోజక వర్గాలుగా విభజనపై చర్చ మొదలైంది.

2లో



## కడప కార్పొరేషన్లో టీడీపీ

# జెండా ఎగరవేయాలి

**ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే మాధవిరెడ్డి**

**టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాసరెడ్డి**



**కడప రూరల్, మేజర్‌న్యూస్:** వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల నాటికి కడపలో తెలుగుదేశం పార్టీని బలో పేతం చేసి కార్పొరేషన్‌లో టిడిపి జెండా ఎగర వేసేందుకు తెలుగుదేశం పార్టీ శ్రేణులన్నీ కష్టపడి పని చేయాలని టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు జిల్లా అధ్యక్షులు ఆర్. శ్రీనివాసరెడ్డి, ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆర్.మాధవి రెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం ఎమ్మె ల్యే నివాసంలో తెలుగుదేశం పార్టీ కడప నగర సంస్థాగత ఎన్నికల సమావేశం నిర్వహించారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ ..మిగతా 2పేజీలో

## డీజిల్ దొంగతనం చేసిన

# ముగ్గురు యువకులు అరెస్టు



2లో

## ఐసీఎల్ కార్మికులతో

# కలెక్టర్ చర్చలు



8లో

# గండికోట పర్యాటక అభివృద్ధికి ప్రణాళికలు

(మొదటి పేజీ తరువాయి)



లేదన్నారు. ఆ దిశగా ఇప్పటికే గండికోట డెవెలప్మెంట్ కమిటీని ఏర్పాటు చేసి అభివృద్ధి ప్రణాళికలు రూపొందించడం జరిగిందన్నారు. మరోవైపు ప్రపంచ పర్యాటకులను ఆకర్షిస్తూ అధునాతన, విలాసవంతమైన, ఉల్లాసభరితమైన సదుపాయాలతో స్టార్ హెూటళ్ల సముదాయాన్ని ఏర్పాటు చేసేందుకు పర్యాటకం, హాస్పిటాలిటీ రంగంలో ప్రతిష్టాత్మకమైన ఒబెరాయ్ సంస్థ ప్రణాళికలు రూపొందించిందన్నారు. ఒబెరాయ్ హెూటల్స్ ఏర్పాటులో భాగంగా ఆ సంస్థ చేపట్టే నిర్మాణాల వివరాలు, మౌలిక సదుపాయాలైన రోడ్లు, హెలిప్యాడ్, రిసార్ట్ భవనాలను నిర్మించనున్నారన్నారు. అనంతరం సంబందిత అంశాలపై జిల్లా కలెక్టర్ రెవెన్యూ అధికారులకు పలు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జమ్మలమడుగు ఆర్డీవో సాయిశ్రీ, జమ్మలమడుగు తహసీల్దార్ శ్రీనివాసరెడ్డి, జిల్లా టూరిజం అధికారి సురేష్ కుమార్, సంబంధిత రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# యోగాతో పరిపూర్ణ ఆరోగ్యం

(మొదటి పేజీ తరువాయి)



**ఎర్రగుంట్ల/జమ్మలమడుగు, మేజర్‌న్యూస్:** ప్రతిరోజు యోగా చేయడం వల్ల సంపూర్ణ ఆరోగ్య సిద్ధిస్తుందని, మనిషి జీవితంలో యోగాను ఒక భాగంగా చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి అన్నారు .బుధవారం జమ్మలమడుగు మండలం పరిధిలో గండికోటలో యోగాంధ్ర మాసోత్సవాల్లో భాగంగా పర్యాటక యోగ థీమ్, జిల్లా పర్యాటక ఆయుష్ శాఖల ఆధ్వర్యంలో సుమారు 5000 మంది పౌరులతో యోగా గురువులు యోగాసనాలు చేయించడం జరిగింది. ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి, ప్రభుత్వ విప్ జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రాచీన కాలం నుండి యోగా సాధనతో ఎందరో మునులు, ఋషులు యాగాలు చేసి తపోనిష్ట సమయంలో అనారోగ్యాలు దరిచేరకుండా యోగాసనాలు, ప్రాణవాయువులు చేస్తూ సంపూర్ణ ఆరోగ్యం తమ సొంతం చేసుకున్నారని తెలియజేశారు. మానసిక శారీరక సమస్యలకు రుగ్మతలకు యోగ మంచి ఫలితాలు ఇస్తుందన్నారు. ఆరోగ్య పరిరక్షణలో భాగంగా ప్రతిరోజు కొంత సమయాన్ని వ్యాయామం, యోగా, ధ్యానం ల కోసం కేటాయించాలని కోరారు. ఈ నెల 21న వ తేదిన 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని యోగ ప్రాముఖ్యత విశిష్టతను విస్తృతం చేస్తూ మే నెల 21వ తేదీ నుండి జూన్ నెల 21వ తేదీ వరకు రాష్ట్ర ప్రభుత్వం యోగాంధ్ర క్యాంపను అత్యంత ప్రాధాన్యతతో నిర్వహిస్తుందన్నారు.

## మహిళ మెడలో బంగారు గొలుసు చోరీ

**చెన్నూరు, మేజర్‌న్యూస్:** మహిళ మెడలోని బంగారు గొలుసును ద్విచక్ర వాహనం పై వచ్చిన ఓ అగంతకుడు లాక్కెళ్లాడు.ఈ ఘటన మండలంలోని కెఓఅర్ కాలనీలో బుధవారం మధ్యాహ్నం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు ఇంద్రావతి అనే మహిళా తన స్వంత పని ముగించుకొని ఇంటికీ వెళ్లే సమయంలో యువకుడు ద్విచక్ర వాహనం పై వచ్చి ఇంద్రావతి మెడలోని నాలుగు తులాల బంగారు గొలుసు ఒక్కసారిగా లాక్కోని వెళ్ళాడు.దీంతో ఆమె పెద్దగా కేకలు వేయగా చుట్టుపక్కల వారు వచ్చేసరికి అగంతుకుడు అక్కడి నుంచి పరారీ అయ్యాడు.అనంతరం బాధితురాలు చెన్నూరు పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# జిల్లాలో అసెంబ్లీ స్థానాలు పెంపు?

**కడప బ్యూరో - మేజర్‌న్యూస్**

తెలుగు రాష్ట్రాల విభజన జరిగిన 11 ఏళ్ల తర్వాత శాసన సభల్లో స్థానాల పెంపునకు లైన్ క్లియర్ కావడం గమనార్హం. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని విభజిస్తూ 2014, మార్చి 1న ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం-2014ను కేంద్రం జారీ చేసింది. దీంతో 2014, జూన్ 2న తెలంగాణ కొత్త రాష్ట్రంగా ఆవిర్భవించింది. రాజ్యాంగంలోని 170వ అధికరణలోని సెక్షన్-15 ప్రకారం శాసనసభ స్థానాలను ఆంధ్రప్రదేశ్‌లో 175 నుంచి 225కు, తెలంగాణలో 119 నుంచి 134కు పెంచుతూ నియోజకవర్గాల పునర్విభజన చేపట్టాలని విభజన చట్టం-2014లో సెక్షన్-26(1) ద్వారా ఎన్నికల సంఘానికి కేంద్రం నిర్దేశించింది. విభజన చట్టం ప్రకారం 2019 నాటికే రెండు రాష్ట్రాల్లో శాసనసభ స్థానాలను పెంచుతూ నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియను ఎన్నికల సంఘం, కేంద్రం పూర్తి చేస్తాయని రాజకీయపార్టీలు ఆశిస్తూ వచ్చాయి. కానీ.. కేంద్రం జన గణనతో ముడిపెట్టడంతో ఆ ఆశలు అడియాసలయ్యాయి. జనగణన ఆధారంగానే నియోజకవర్గాల పునర్విభజన చేపట్టాలన్న అంశం ఏపీ విభజన చట్టంలో ఎక్కడా లేదు. ప్రజల సౌకర్యం, పాలన సౌలభ్యం, భౌగోళికంగా సమస్యలు తలెత్తకుండా శాసనసభ స్థానాలను పెంచుతూ నియోజకవర్గాల పునర్విభజన చేపట్టాలని మాత్రమే ఎన్నికల సంఘానికి విభజన చట్టం నిర్దేశించింది. వాస్తవానికి జన గణన 2020లో ప్రారంభమై 2021 నాటికి పూర్తి కావాలి. కానీ.. 2020 ఫిబ్రవరి నుంచి 2022 వరకూ కరోనా మూడు విడతలుగా దేశ వ్యాప్తంగా ప్రబలింది. దీంతో జన గణనను అప్పట్లో కేంద్రం వాయిదా వేసింది. అంతలోనే 2024 సార్వత్రిక ఎన్నికలు ముంచుకు రావడంతో ఆ అంశం మరుగున పడింది. సుప్రీం కోర్టులోనూ కేసు నడిచింది. తెలుగు రాష్ట్రాల్లో శాసనసభ స్థానాలను పెంచుతూ నియోజకవర్గాల పునర్విభజన చేపట్టడంపై కేంద్రం అభిప్రాయాన్ని సుప్రీం కోర్టు కోరింది. దేశంలో జన గణన ప్రక్రియ 2026లో పూర్తవుతుందని.. ఆ తర్వాతే విభజన చట్టంలో సెక్షన్-26(1) ప్రకారం ఆంధ్రప్రదేశ్, తెలంగాణల్లో శాసనసభ స్థానాల పెంపునకు నియోజకవర్గాల పునర్విభజన చేపడతామని స్పష్టం చేస్తూ అడిషనల్ సొలిసిటర్ జనరల్ కేఎం నటరాజ్ సుప్రీం కోర్టుకు స్పష్టం చేశారు. తాజాగా జన గణన చేపట్టడానికి అనుమతిస్తూ కేంద్రం గెజిట్ విడుదల చేయడంతో శాసనసభ స్థానాల పెంపుపై ఆశలు మొదలయ్యాయి.

**జిల్లాలో రెండు స్థానాలు పెంపు..**

వైయస్ఆర్ కడప జిల్లాలో ప్రస్తుతం ఏడు అసెంబ్లీ స్థానాలున్నాయి. కడప, కమలాపురం, పులివెందుల, జమ్మలమడుగు, ప్రొద్దుటూరు, మైదుకూరు, బద్వేల్ (ఎస్సీ) నియోజక వర్గాలున్నాయి. జన గణన పూర్తయితే ప్రస్తుత నియోజక వర్గాల్లో భౌగోళికంగా కొన్ని మార్పులు.. చేర్పులు జరగనుంది. వాటి సంఖ్య కూడా ఏడు నుంచి 9కి పెరిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. రెండు కొత్త నియోజక వర్గాలు ఏర్పడవచ్చని ఊహాగానాలు ప్రారంభమయ్యాయి. 2025 జనవరి 6న విడుదల చేసిన ఓటరు జాబితా ప్రకారం జిల్లా ఓటర్లు 16.41 లక్షలు ఉన్నట్లు తెలుస్తోంది. బద్వేల్ (ఎస్సీ) నియోజక వర్గంలో 2,19,920 మంది ఓటర్లు, కడప - 2,84,474 మంది, పులివెందులలో 2,29,877 మంది, కమలాపురంలో 2,04,814 మంది, జమ్మలమడుగులో 2,42,482 మంది, ప్రొద్దుటూరులో 2,48,192 మంది, మైదుకూరులో 2,12,105 మంది ఓటర్లు ఉన్నట్లు తెలుస్తోంది. వీరు ఓటర్లు మాత్రమే. జనాభా సంఖ్య మరింత అధికంగా ఉంటుంది. అయితే ప్రతి పదేళ్ళకు ఒకసారి జరగవలసిన జనగణన క్రమం తప్పింది. 2020లో ప్రారంభమై 2021లోనే పూర్తి కావలసి ఉంది. కానీ..2011 నుంచి జరగలేదు. 2011 లెక్కల ప్రకారం కడప జిల్లాలో 28,84,524 మంది జనాభా ఉన్నట్లు ప్రభుత్వ లెక్కలు చెబుతున్నాయి. కేంద్రం తాజాగా దీనిపై గెజిట్ విడుదల చేయడంతో 2026 నాటికి జన గణన పూర్తవుతుంది. ఈ జనాభా ఆధారంగా నియోజక వర్గాల పునర్విభజన చేపట్టనుంది. ప్రధానంగా పట్టణ ప్రాంతాల్లో జనాభా పెరిగింది. నియోజక వర్గ కేంద్రాలతో పాటు చిన్నచిన్న పట్టణ ప్రాంతాలు కూడా వేగంగా అభివృద్ధి చెందుతున్నాయి. కడప, ప్రొద్దుటూరు, పులివెందుల, జమ్మలమడుగు వంటి ప్రాంతాల్లో జనాభా పెరుగుదల అధికంగా ఉంది. ఈ క్రమంలో ప్రస్తుతం జనాభా ప్రాతిపదికన పునర్విభజన జరిగితే జిల్లాలో మార్పులు జరిగే అవకాశం స్పష్టంగా కనిపిస్తోంది. ప్రధానంగా బద్వేల్ నియోజక వర్గంలోని కాశీనాయన, కలసపాడు, పోరుమామిళ్ళ, బికోడూరు వంటి ప్రాంతాలను కలిపి పోరుమామిళ్ళను నియోజక వర్గంగా ఏర్పాటు చేసే అవకాశం ఉన్నట్లు సమాచారం. అదేవిధంగా పులివెందుల నియోజక వర్గంలోని చక్రాయపేట, వేముల, వేంపల్లితో పాటు కమలాపురం నియోజక వర్గంలోని వీరపునాయనిపల్లి మండలాలను కలిపి వేంపల్లి కేంద్రంగా నియోజక వర్గం ఏర్పాటు చేస్తారనే చర్చ మొదలైంది. ఇక కడప రోజురోజుకు విస్తరిస్తుండటం, జనాభా పెరుగుదల ఉండటంతో కడపను రూరల్, అర్బన్ నియోజక వర్గాలుగా ఏర్పాటు చేయవచ్చని రాజకీయ వర్గాల్లో ఊహాగానాలు సాగుతున్నాయి. జమ్మలమడుగు నియోజక వర్గంలోని ఎర్రగుంట్ల, ముద్దనూరు, కొండాపురం మండలాలపై కూడా అసక్తికర చర్చ తెరపైకి వస్తోంది. వీటిని పరిశీలిస్తే జిల్లాలో నియోజక వర్గాల సంఖ్య పెరగడం ఖాయంగా కనిపిస్తోంది. అయితే ప్రజల సౌకర్యం, పాలన సౌలభ్యం, భౌగోళి కంగా సమస్యలు తలెత్తకుండా శాసనసభ స్థానాలను పెంచుతూ నియోజకవర్గాల పునర్విభజన చేపట్టాలని మాత్రమే ఎన్నికల సంఘానికి విభజన చట్టం నిర్దేశించింది. 2026 చివరి నాటికి జనగణన పూర్తయితే ప్రభుత్వం కూడా నియోజక వర్గాల పునర్విభజనపై పలు జాగ్రత్తలు, రాజకీయ పార్టీలు, ప్రజలు, మేధావుల అభిప్రాయం తీసుకునే అవకాశం ఉంది.

# కడప కార్పొరేషన్లో టిడిపి జెండా ఎగరవేయాలి

(మొదటి పేజీ తరువాయి)

కడపలో పార్టీ సంస్థాగత నిర్మాణం లేకపోయినప్పటికీ ఎనిమిది నెలలు కష్టపడి బలంగా, కసిగా పనిచేసి ఎమ్మెల్యేగా మాధవి రెడ్డిని గెలిపించుకున్నామని చెప్పారు. అదే స్ఫూర్తితో వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలలో పనిచేసి కడప కార్పొరేషన్ లో తెలుగుదేశం పార్టీకి జెండా ఎగరవేయాలని పిలుపునిచ్చారు. కష్టపడి పనిచేసే కార్యకర్తలకు విడతల వారీగా పదవులు ఇస్తామని, ఎటువంటి కష్టమొచ్చినా అండగా ఉంటామని పేర్కొన్నారు. బూతు, డివిజన్ నగర, నగర అనుబంధ కమిటీల సభ్యులు నిత్యం ప్రజలలోకి వెళ్లి వారి సమస్యలను తెలుసుకొని పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు. కొంతమంది కార్యకర్తలు పైరవీలు చేసి అవినీతికి పాల్పడుతున్నారని అలా చేసి స్థాయిని దిగజార్చుకోవద్దని తెలిపారు. కష్టంగా ఉంటే జేబులోంచి డబ్బులు ఇస్తామని, ఇటీవల 35 మంది కార్యకర్తలకు కాంట్రాక్ట్ పనులు ఇచ్చామని, రాబోయే రోజుల్లో పార్టీ కోసం పనిచేసిన ప్రతి ఒక్కరికి లబ్ధి చేకూరుస్తామని పేర్కొన్నారు. సంస్థాగతంగా పార్టీని బలోపేతం చేసుకోవాల్సిన అవసరం ఉందని ఆ దిశగా తటస్తులను, ప్రతిపక్ష పార్టీలో ఉన్న తటస్తులను గుర్తించి పార్టీలోకి ఆహ్వానించాలన్నారు. పార్టీకి ద్రోహం చేసేవారిని క్షమించే సమస్య లేదన్నారు. అలాంటి వారిని శత్రువులుగా పరిగణిస్తామని పేర్కొన్నారు. వచ్చే నెలలో నగరంలోని 50 డివిజన్లకు సంబంధించిన అభ్యర్థులను అనధికారికంగా ఖరారు చేస్తామన్నారు. ఇప్పటి నుంచే అన్ని డివిజన్లలో క్షేత్ర స్థాయిలో పర్యటించి పార్టీని బలోపేతం చేయాలన్నారు. సమావేశానికి అనంతపురం జిల్లా కేంద్ర సహకార బ్యాంకు చైర్మన్ కేశవరెడ్డి పరిశీలకులుగా హాజరయ్యారు. తెలుగుదేశం నాయకులు పోరెడ్డి ప్రభాకర్ రెడ్డి, హరిప్రసాద్, గోవర్ధన్ రెడ్డి, జిలాని భాష పాల్గొన్నారు.

# డీజిల్ దొంగతనం చేసిన ముగ్గురు యువకులు అరెస్టు

**120 లీటర్ల డీజిల్, ఆటో ఒక బైకును స్వాధీనం,**
**వీటితో పాటు కత్తి, రూ. 2500 నగదు స్వాధీనం వివరాలు వెల్లడించిన ఎర్రగుంట్ల సీఐ నరేష్ బాబు**

**ఎర్రగుంట్ల మేజర్ న్యూస్:** విలాసాలకు, జల్సాలకు పోయి నిలబడి ఉన్న లారీలలోని డీజిల్ ను దొంగతనం చేసిన ముగ్గురు యువకులను అరెస్టు చేసి వారి వద్ద నుంచి ఒక ఆటో, ఒక బైకు లతోపాటు 120 లీటర్ల డీజిల్, ఒక కత్తి , రూ 2500 రూపాయలు నగదును స్వాధీనం చేసుకున్నట్లు ఎర్రగుంట్ల సీఐ నరేష్ బాబు తెలియజేశారు. బుధవారం కేసుకు సంబంధించిన వివరాలను ఆయన మీడియా తో ఈ మాట్లాడుతూ సింహాద్రిపురం మండలం, జంగం రెడ్డి పల్లె గ్రామానికి చెందిన పసల కిషోర్, సింహాద్రిపురం మండలం , పైడిపాలెం గ్రామానికి చెందిన గంగనపల్లి సిద్దయ్య , అదే గ్రామానికి చెందిన మూడే వంశీ నాయక్ లు ముగ్గురు కలిసి తాగడం తిరగడం చేసేవారు. సంపాదించే డబ్బు వారి కుటుంబ అవసరాలకు, జల్సాలకు సరిపడక ఈ ముగ్గురు కలిసి ఏదో ఒకటి చేసి సులభంగా డబ్బు సంపాదించాలని భావించారు. అంతట వారు నిలబడి ఉంచిన లారీలలో డీజిల్ ను దొంగతనం చేసి దాని అమ్ముకొని జల్సాలు చేయాలనుకున్నారు. ఇలా ముద్దనూరు మండలం చింతకుంట గ్రామం కొండాపూరు మండలం సుగుమంచిపల్లి గ్రామం పలు షాపులలో వారికి అమ్మి డబ్బును సంపాదించాలని భావించారు. పొద్దుటూరు, కమలాపురం పరిసర ప్రాంతాలలో చాలా చోట్ల దొంగతనాలు చేసినట్లు తెలిసింది.

ఈ నెల 13వ తేదీన సాయంత్రం 6- 30 గంటలకు పసల కిషోర్, సిద్దయ్య , వంశీ నాయక్ , ముగ్గురు కలిసి ఎర్రగుంట్ల మండలంలోని చిలంకూరు గ్రామంలో ముద్దనూరు రోడ్డులో ఉన్న మోహన్ రెడ్డి హెచ్ పి పెట్రోల్ బంక్ ముందర నిలబడి ఉన్న లారీ లోని డీజిల్ తీస్తూ ఉన్నారు. ఇది గమనించి లారీ ఓనర్ దస్తగిరి అక్కడికి వచ్చి గట్టిగా అరవగా ఆ ముగ్గురు వారు వెంట తెచ్చుకున్న కత్తి ని లారీ ఓనర్ దస్తగిరి పై గొంతుపై పెట్టి అరిస్తే చంపుతామని బెదిరించారు. అంతేకాక అతని వద్ద దస్తగిరి వద్ద ఉన్న రూ2500 రూపాయలు నగదును కూడా లాక్కున్నారు లారీలో ఉన్న 120 లీటర్ల డీజిల్ ను దొంగలించుకుని పోయినారు. దస్తగిరి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ దర్యాప్తుల్లో భాగంగా పసల కిషోర్, గంగనపల్లి సిద్దయ్య, మూడే వంశీ నాయక్ లను అరెస్ట్ చేసి కోర్టుకు హాజరపరిచినట్లు సీఐ తెలియజేశారు.

## యోగాంధ్ర కార్యనిర్వహణ పైన సమావేశం నిర్వహించిన ఎంపీడీవో కృష్ణమూర్తి



**సింహాద్రిపురం, మేజర్‌న్యూస్:** సింహాద్రిపురం లోని ఎంపీడీవో కార్యాలయం నందు వివిధ శాఖల అధికారులతో ఈనెల 21వ తేదీన నిర్వహిస్తున్న యోగాంధ్ర కార్యక్రమం పైన సమగ్ర సమావేశం ఎంపీడీవో కార్యాలయం నందు ఈ సందర్భంగా ఎంపీడీవో కృష్ణమూర్తి మాట్లాడుతూ యోగేంద్ర కార్యక్రమంలో ప్రభుత్వం సూచించిన సూచనల పైన చర్చించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కృష్ణమూర్తి ఎంపీడీఓ, కళ్యాణ్, మండల అగ్రికల్చర్ ఆఫీసర్, శారద ఎంఈఓ 2),ఓబులేసు (ఎంఈఓ1), అన్ని స్కూల్స్ హెడ్ మాస్టర్స్, పంచాయతీ సెక్రటరీలు తదితరులు పాల్గొన్నారు.

## జీవో ప్రకారం ఫీసులకంటే అత్యధికంగా ఫీజులు వసూలు చేస్తున్న యాజమాన్యాలు

### స్టూడెంట్ యూనియన్ అడిగితే సమాధానం కూడా ఇవ్వని ఎంఈఓ
### ఆల్ ఇండియా స్టూడెంట్ జిల్లా అధ్యక్షుడు దినేష్




**పులివెందుల, మేజర్‌న్యూస్ :** కార్పొరేట్ యాజమాన్యం మారదు తల్లిదండ్రుల ఆలోచన మారదు.ఒక వైపు ప్రైవేట్ సంస్థలు అడ్మిషన్ అని ఫీజులు అని పుస్తకాలు అని లక్షలు లక్షలు దోచుకుంటున్నాయి. జీవో ప్రకారంగా నియమించిన ఫీసులకంటే అత్యధికంగా ఫీజులు వసూల్ చేస్తున్నాయి. ఈ కార్పొరేట్ స్కూల్స్, ఒక తరగతి గదికి నియమించిన సంఖ్య కంటే వాళ్ళ ఇష్టానుసారం విద్యార్థులని కూర్చోపెట్టి చదువు చెప్తున్నాయి ఈ విద్యాసంస్థలు, కనీస వసతులు లేకుండా, ఇరుకుగా ఉన్నటువంటి రూమ్స్‌లో కూర్చో పెడుతున్నారని, పులివెందులలోని ఎంఈఓ కార్యాలయం వద్దకు వెళ్లి ఎంఈఓ లను వివరణ కోరగా పొంతులేని సమాధానాలతో ఏమి చేసుకుంటావో చేసుకో అంటూ సమాధానం ఇచ్చారని ఆల్ ఇండియా స్టూడెంట్ జిల్లా అధ్యక్షుడు దినేష్ పేర్కొన్నారు.

## మోయడానికి మేమున్నాం అంటున్న మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** స్థానిక గవర్నమెంట్ హాస్పిటల్ నందు రామ్ శంకర(23) అనే యువకుడు నడింపల్లి ప్రాథమిక ఉర్దూ పాఠశాల ఆవరణంలో మరణించగా పోలీస్ సిబ్బంది సమాచారం అందించగా బుధవారం మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ చైర్మన్ లక్ష్మణ్ రావు మరియు సభ్యులు మృతదేహాన్ని స్థానిక మార్చురీకి తరలించగా అనంతరం అంతిమ సంస్కరణలు చేయడానికి బంధువులు ఎవరు లేకపోవడంతో పోలీస్ సిబ్బంది ఫోన్ ద్వారా మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ టౌన్ ప్రెసిడెంట్ సుబాహన్‌ను సంప్రదించగా వారు వెంటనే స్పందించి హిందు స్మశాన వాటికలో హిందూ సంప్రదాయం ప్రకారంగా అంతిమ సంస్కరణలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ చైర్మన్ మోరే లక్ష్మణ్ రావు, టౌన్ వైస్ ప్రెసిడెంట్ మునేంద్ర, సెక్రటరీ నరేంద్ర, ఈశ్వర్ వర్ధన్ రెడ్డి, ములే జగన్ మోహన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## జీవో 5 ను సవరించాలి



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** జీవో 5 ను సవరించాలని సచివాలయ ఉద్యోగ సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో ప్రొద్దుటూరు మున్సిపల్ కాక్యాలయంలో గాంధీ విగ్రహం ఎదుట నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు మస్తాన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వము బదిలీలో జీవో నెంబర్ 5 ద్వారా స్వంత మండలంలో విధులు నిర్వహించకూడదనే నింబంధనను తొలగించాలని వార్డు నుండి వార్డు బదిలిఅయ్యే అవకాశం కల్పించాలని కోరారు. గెజిటెట్ అధికారులకు మాత్రమే సొంత మండలాలో విధులు నిర్వహించ కూడదనే నిలబధన ఉందని అలాంటి నిబంధన రికార్డు అసిస్టెంట్ పే స్కేలు ఉన్న సచివాలయ సిబ్బందికి పెట్టడం ఎంత వరకు న్యాయమని తెలిపారు. వార్డు సచివాలయలో ఒక్క మున్సిపాలిటి నుండి మరొక మున్సిపాలిటీకి దాదాపు 50 కిలో మీటర్ల దూరం ఉంటుందని ప్రస్తుతం ఉన్న జీతంతో అక్కడ ఉండడం చాలా కష్టమవుతుందని వివరించారు. ఇంట్లో తల్లిదండ్రులు, భార్య పిల్లలను చూసుకోవాల్సి వుంటుందని, కాబట్టి సొంత మండలలో విధులు నిర్వహించుకొనే వెసులబాటు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు నాగార్జున, శివశంకర్ రెడ్డి, సునిత, విజయ, స్వర్ణ, శేశవల్లి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## యోగాతోనే ప్రతి ఒక్కరికి - సంపూర్ణ ఆరోగ్యం



**లింగాల మేజర్‌న్యూస్:** లింగాల మండలంలోని బుధవారం ఎంపీడీవో కార్యాలయంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి ఆదేశాల మేరకు యోగాంధ్ర గురించి లింగాల మండల సోషల్ ఆఫీసర్ ఎం. వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ యోగా చేయడం వల్ల సంపూర్ణ ఆరోగ్య సిద్ధిస్తుందని, మనిషి జీవితంలో యోగాను ఒక భాగంగా చేసుకోవాలని ఆయన అన్నారు. ప్రాచీన కాలం నుండి యోగా సాధన తో ఎందరో మునులు, ఋషులు యాగాలు చేసి తపోనిష్ట సమయంలో అనారోగ్యాలు దరిచేరకుండా యోగాసనాలు, ప్రాణ వాయువులు చేస్తూ సంపూర్ణ ఆరోగ్యం తమ సొంతం చేసుకున్నారని ఆయన తెలియజేశారు. ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఈ యోగా చేయడం వల్ల మానసిక శారీరక సమస్యలకు రుగ్మతలకు యోగ మంచి ఫలితాలు ఇస్తుందన్నారు. ఆరోగ్య పరిరక్షణలో భాగంగా ప్రతిరోజు కొంత సమయాన్ని వ్యాయామం, యోగా, ధ్యానం ల కోసం కేటాయించాలని ఆయన కోరారు. ఈ నెల 21నవ తేదిన 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని యోగ ప్రాముఖ్యత విశిష్టతను విస్తృతం చేస్తూ మే నెల 21వ తేదీ నుండి జూన్ నెల 21వ తేదీ వరకు రాష్ట్ర ప్రభుత్వం యోగాంధ్ర క్యాంపను అత్యంత ప్రాధాన్యతతో నిర్వహిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పరిపాలన అధికారి లోకేశ్వరరావు, డిప్యూటీ తాసిల్దార్ నరేంద్ర, పంచాయతీ కార్యదర్శు, డిజిటల్ అసిస్టెంట్లు, ఏపీఓ గంగరాజు, ఏపీఎం, వీరాంజనేయులు,ఉపాదామి సిబ్బంది, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## 21న జిల్లా వ్యాప్తంగా యోగాంధ్ర కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

### ప్రతి కుటుంబం యోగాతో ఆరోగ్య భాగ్యాన్ని పొందండి
### మండల ప్రత్యేక అధికారి షేక్ హిదాయతుల్లా



**దువ్వూరు, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా ఈనెల 21న దువ్వూరు మండల వ్యాప్తంగా గ్రామస్థాయి నుండి మండల స్థాయి వరకు జరిగే కార్యక్రమాన్ని జయప్రదం చేయడానికి తగు కార్యాచరణ ప్రణాళికతో ముందుకు వెళ్లాలని జిల్లా మైనార్టీ వెల్ఫేర్ అధికారి, మండల ప్రత్యేక అధికారి షేక్.హిదాయతుల్లా తెలిపారు. మండల ఎంపీడీవో సభాభవనం నందు మండల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 11వ అంతర్జాతీయయోగ దినోత్సవాన్ని పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న యోగాంధ్ర మాసోత్సవాలలో భాగంగా ఈ నెల 21 న గ్రామస్థాయి నుండి మండల స్థాయి వరకు నిర్వహించే కార్యక్రమాల నిర్వహణపై చెరుకూరి శ్రీధర్ ఆదేశాల మేరకు సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం సమావేశం నిర్వహించారు. మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో యోగాంధ్ర ను విజయవంతం చేయాలని తెలిపారు. ప్రతి పంచాయతీ నందు 10 సెంటర్లలో యోగా కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. మండల కేంద్రమైన దువ్వూరులో విజయవంతం చేయాలని ఆయన తెలిపారు. తహసిల్దార్ సంజీవరెడ్డి, ఎంఈఓ భాస్కర్, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ శివకుమార్, ఉపాధి హామీ ఎపిఓ లక్ష్మీనారాయణ, ఐసిడిఎస్ సూపర్వైజర్లు వరలక్ష్మి, సౌజన్య, మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పంట సాగులో పెట్టుబడులు తగ్గించాలి

### మైదుకూరు ఏడిఏ కృష్ణమూర్తి




**రాజుపాళెం, మేజర్‌న్యూస్:** వ్యవసాయంలో ఆధునిక పరిజ్ఞానం తక్కువ పెట్టుబడులతో అధిక దిగుబడులు సాధించే విధంగా రైతులు ముందుకు వెళ్లాలని మైదుకూరు ఏ డి ఏ కృష్ణమూర్తిసూచించారు బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగాఅర్క టవేముల గ్రామంలోని శ్రీ వేణుగోపాల స్వామి ఆలయంలో రైతులకు అవగాహన సదస్సును నిర్వహించారు ఈ సందర్భంగా ఏడీఏ మాట్లాడుతూ సమగ్ర సస్యరక్షణలు మంచి విత్తనాలను ఎన్నిక చేసుకొని పంటకు అవసరం మేరకు పురుగు మందులు పిచికారిచేయాలన్నారు శాస్త్రవేత్తలు వ్యవసాయ అధికారులు అందించే సూచనలు సలహాలు పాటించాలన్నారు సీజన్ల బట్టి ఈ ప్రాంతానికి అనుగుణంగా వేసే రకాల పంటలను సాగు చేయాలన్నారు సూక్ష్మ పోషకాహాలు సేంద్రియ ఎరువుల విధానం రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు అందించే పీఎం కిసాన్ అన్నదాత సుఖీభవ పథకాలను వివరించారు అన్నదాత సుఖీభవ పథకానికి ఈ కేవైసీ అవసరం లేదన్నారు మండల వ్యవసాయ అధికారి శివరామ కృష్ణారెడ్డి మాట్లాడుతూ రైతులకు వ్యవసాయ సబ్సిడీ పనిముట్ల తో పాటు వ్యవసాయపరంగా రైతులకు అన్ని రకాల సహాయ సహకారాలు అందించడం జరుగుతుందన్నారు పకృతి వ్యవసాయంపై సుధాకర్ చంద్రమ్మ రైతులకు సమగ్రంగా వివరించారు రసాయనికఎరువులు పురుగు మందులు వాడి భూమి నిస్సారం కాకుండా పకృతి వ్యవసాయం చేయాలన్నారుప్రజలకు పురుగు మందు లేని పంట దిగుబడులను అందించాలన్నారు సాయంత్రం సోమాపురం గ్రామంలోని శ్రీ రామాలయంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం ఏవో శివరామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సదస్సులో గ్రామ వ్యవసాయ సహాయకులు సునీల్ కుమార్ పకృతి వ్యవసాయం గ్రామాల సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

## పశువుల షెడ్లను పరిశీలించిన డ్వామా పిడి ఆది శేషారెడ్డి



**కమలాపురం. మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని పాచికలపాడు, గోపులాపురం గ్రామాలలో ఉపాధి హామీ పథకం ద్వారా రైతు సుదర్శన్ రెడ్డి నిర్మించిన పశువుల షెడ్డును జిల్లా నీటి యాజమాన్య సంస్థ పిడి ఆదిశేషా రెడ్డి పరిశీలించారు. రైతుల పనుల బిల్లులు మన దగ్గర పెండింగ్ లేకుండా అప్లోడ్ చేయమని సిబ్బందిని ఆదేశించారు, అలాగే ఇంకా ఎవరైనా పశువుల షెడ్ లేదా గొర్రెల షెడ్ చేసుకుంటామని ముందుకు వస్తే దరఖాస్తులు తీసుకోవాలని ఆదేశించారు, మరియు గోపులాపురం గ్రామంలో పశువుల దాహర్తి కోసం కట్టిన పశువుల నీటి తొట్టులను పరిశీలించడం జరిగింది, ఈ కార్యక్రమంలో ఎంపీడీవో గౌస్ బాషా, ఏపీవో పార్థసారథి, జేఈ,ఉపేంద్ర, బి ఎఫ్ టి, మహేశ్వరీ, ఫీల్డ్ అసిస్టెంట్ రాజు, జగదీశ్వరి పాల్గొన్నారు..

# రైతులు లూజు విత్తనాలు కొనరాదు

## వ్యవసాయ అధికారి బలగంగాధర్ రెడ్డి




**మైదుకూరు, మేజర్‌న్యూస్:** రైతులు ఎట్టి పరిస్థితులలోనూ లూజు విత్తనాలు కొనకూడదని మండల వ్యవసాయ అధికారి బాలగంగాధర్ రెడ్డి రైతులకు తెలిపారు. మైదుకూరు వ్యవసాయ డివిజన్ పరిధిలోని యస్.మైదుకూరు మండలంలోని వెంకటాపురం, గొల్లపల్లి రైతు సేవా కేంద్రంలో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రైతు సేవా కేంద్రం సహాయకులు, మండల వ్యవసాయ అధికారి బాల గంగాధర్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం ఆయన రైతులకు పలు సూచనలు, సలహాలు ఇవ్వడం జరిగింది. అన్నదాత సుఖీభవ పథకం అమలు గురించి వివరించడం జరిగింది. జింక్ సల్ఫేట్, జిప్సం 50% సబ్సిడీపై పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. అలాగే వచ్చిన ఖరీఫ్ సీజన్ కి సంబందించి అందరు పంటలు వేసిన తర్వాత మీ యొక్క రైతు సేవా కేంద్రంలో మీ పంట నమోదు తప్పనిసారిగా చేయించుకోమని రైతులకు సూచించారు. ఇతర పథకాల గురించి రైతు సేవా కేంద్రం అందించే సేవాల గురించి వివరించారు అలాగే 80% సబ్సిడీ పై కిసాన్ డ్రోన్ పంపిణీ వంటి ప్రయోజనాలు వివరించారు.

# రాష్ట్ర ప్రజలు సుభిక్షం గా ఉండాలని లోకకళ్యాణార్థం కొరకుపెంచలకోన పాదయాత్ర.. !

## వల్లెలవారిపల్లె పెంచలయ్య స్వామి..





**బద్వేల్, మేజర్‌న్యూస్ :** కడప జిల్లా గోపవరం మండలం వల్లే వారి పల్లెలో వెలసిన స్వయంభు లక్ష్మీనరసింహస్వామి ఆలయ ప్రధాన అర్చకులు పెంచలయ్య స్వామి ప్రజల సంక్షేమం కోసం, పాడి పంటల అభ్యున్నతి కోసం, లోక కళ్యాణం కోసం శ్రీ పెనుశిల లక్ష్మినరసింహస్వామి పుణ్యక్షేత్రానికి పాదయాత్రనిర్వహించి నట్లు ఆయన తెలిపారు. బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలోని వల్ల వారి పల్లె స్వయంభు నరసింహ స్వామి దేవస్థానం నుంచి ఆదివారము రోజుపాదయాత్ర ను భక్తుల సారథ్యంలో నరసింహస్వామి నామ ప్రవచనాలతో ప్రారంభమై మంగళవారం రోజుప్రారంభించి పాదయాత్ర దిగ్విజంగా పూర్తి చేసుకుని శ్రీ పెనుశిల నరసింహ స్వామిని దర్శించుకొని స్వామివారి ఆశీస్సులతో రాష్ట్రంలోని ప్రజలు సుభిక్షంగా ఉండి రైతులుపాడిపంటలతో ప్రజలు ఆరోగ్యవంతులుగా ఉండాలని ప్రత్యేక పూజలు నిర్వహించిన్నట్లు పెంచలయ్య స్వామి తెలిపారు.. పెంచలకోన పాదయాత్ర దిగ్విజయంగా ముగిసినశుభ సందర్భంగా బద్వేల్ పట్టణంలోని పద్మావతి మెడికల్ స్టోర్ ఆవరణలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా స్వయంభు లక్ష్మీనరసింహస్వామి ఆలయ ప్రధాన అర్చకులు మాట్లాడుతూ ప్రజల సంక్షేమం కోసం, రైతుల అభ్యున్నతి కోసం చేపట్టిన పాదయాత్ర స్వయంభు లక్ష్మీనరసింహస్వామి కృప వల్ల దిగ్విజయంగా ముగిసిందని వారి పేర్కొన్నారు.. దాదాపు రెండు రోజులపాటు 80 కిలోమీటర్ల మేర సాగిన ఈ పాదయాత్రలో దారిపొడివన పెంచల నరసింహస్వామి భక్తులు వచ్చి ప్రేమగా పలకరించి తాను చేస్తున్న పాదయాత్రకు పూర్తి సంఘీభావాన్ని తెలిపారని, అలాగే పెంచలకోన లో స్వామి దర్శనం ఎంతో ప్రశాంతంగా ఆహ్లాదకర వాతావరణంలో స్వామిని దర్శించుకోవడం జరిగిందని వారి పేర్కొన్నారు.. పాదయాత్ర దిగ్విజయంగా పూర్తి చేసేందుకు స్వామి వారి భక్తులు తనకు సహకరించి పాదయాత్రను పూర్తి చేశామన్నారు పాదయాత్రకు పాల్గొన్న భక్తులకు స్వామివారి ఆశీస్సులు కలగాలని ఆయన కోరారు. పెంచలకోన పాదయాత్ర స్వయంభు లక్ష్మీనరసింహస్వామి కృప వల్ల దిగ్విజయంగా ముగిసిందని వారి పేర్కొన్నారు.. దారిపొడివన పెంచల నరసింహస్వామి భక్తులు వచ్చి ప్రేమగా పలకరించి తాను చేస్తున్న పాదయాత్రకు పూర్తి సంఘీభావాన్ని తెలిపారని, అలాగే పెంచలకోన లో స్వామి దర్శనం ఎంతో ప్రశాంతంగా ఆహ్లాదకర వాతావరణంలో స్వామిని దర్శించుకోవడం జరిగిందని వారి పేర్కొన్నారు.. ఈ ఏడాది నుంచి మొదలు పెట్టిన పాదయాత్ర ఇది ప్రతి ఏడాది కొనసాగుతూ ఉంటుందని వారు పేర్కొన్నారు. ఈ ఏడాది నుంచి మొదలుపెట్టిన పాదయాత్ర ఇది ప్రతి ఏడాది కొనసాగుతూ ఉంటుందని వారు పేర్కొన్నారు..

# 21న యోగడేను అన్ని సచివాలయాలలో జరపాలి

## ఎంపీడీఓ వీర కిషోర్



**చాపాడు, మేజర్‌న్యూస్:** ఈ నెల 21వతేదీన రాష్ట్ర వ్యాప్తంగా జరుగబోవు "యోగాడే"ను పురస్కరించుకొని బుధవారం మండల ప్రత్యేక అధికారి అధ్వర్యములో, మండల పరిషత్తు అభివృద్ధి అధికారి పర్యవేక్షణలో మండల స్థాయి అధికారులకు మరియు పంచాయతీ కార్యదర్శులకు సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో మండల ప్రత్యేక అధికారి 21వ తేదీన అన్నీ గ్రామ పంచాయతీలలో ఆయా ప్రదేశములలో యోగాడే నిర్వహించవలసిన విషయముల గురించి వివరించారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారి మరియు తహశీల్దారు యోగా గురించి మరియు యోగా యొక్క ప్రాముఖ్యతను గురించి సిబ్బందికి సూచనలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ వీర కిశోర్,, ఎమ్మార్వో రామకుమారి, సిబ్బంది పాల్గొన్నారు.

# స్వయం సహాయక సంఘాలకు సహకారం

## డిఆర్ డిఏ ప్రాజెక్టు డైరెక్టర్ రాజ్యలక్ష్మి




**వల్లూరు, మేజర్‌న్యూస్ :** గ్రామాల్లో స్వయం సహాయక సంఘాల ద్వారా మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు సహాయ సహకారాలు అందిస్తున్నామని కడప డిఆర్ డి ఎ ప్రాజెక్ట్ డైరెక్టర్ రాజ్యలక్ష్మి అన్నారు, బుధవారం మండల కేంద్రమైన వల్లూరు గ్రామ సమాఖ్య లోని ఓబాయపల్లె గ్రామంలో లక్ష్మీ నరసింహ స్వామి ఎస్ హెచ్ జి సభ్యురాలు కేశమ్మ కు వైట్ రంగోలి కలర్స్ కిరాణా షాపులను ప్రాజెక్ట్ డైరెక్టర్ పరిశీలించారు, వీటిని ఏర్పాటు చేసేందుకు ఎస్సీ ఆర్ పి ఉన్నతి పీఎంఎ జేఏవై ఎస్సీ ఎస్పీ రుణాలను అందించడం జరిగింది అన్నారు స్వయం ఉపాధి ద్వారా ఎస్ హెచ్ జి సభ్యులు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు బ్యాంకుల ద్వారా పెద్ద ఎత్తునరుణాలను అందించడం జరుగుతుందన్నారు, ఈ కార్యక్రమంలో వెలుగు ఏపిఎం పూర్ణిమ సీసీలు యానిమేటర్లు సంఘం సభ్యులు పాల్గొన్నారు..

# జగన్ అంటే నమ్మకం.. పుస్తక ఆవిష్కరణ


## మాజీ డిప్యూటీ సీఎం అంజాద్ భాష, ఎమ్మెల్సీ రామచంద్రారెడ్డి హాజరు




**కడప - మేజర్‌న్యూస్ :** కడప నగరంలోని మాజీ ఉప ముఖ్యమంత్రి నివాస కార్యాలయంలో జగన్ అంటే నమ్మకం - చంద్రబాబు అంటే మోసం అనే పుస్తకాన్ని బుధవారం మాజీ డిప్యూటీ సీఎం అంజాద్ భాష, ఎమ్మెల్సీ రామచంద్రారెడ్డి, డిప్యూటీ మేయర్లు నిత్యానంద రెడ్డి, జమాల్ వలి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అంజాద్ భాషా మాట్లాడుతూ.. జగన్ 2.0 లో కార్యకర్తలకు, ప్రజలకు మొదటి ప్రాధాన్యత ఉంటుందని, అలాగే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు ఏ అధికారులైనా ఏ నాయకులైనా ఇబ్బంది పెడితే ప్రతి కార్యకర్త బ్లూ బుక్ పెట్టి అందులో పేర్లు రాసుకోండి అన్నారు. ప్రభుత్వాలు శాశ్వతం కాదు అధికారులు శాశ్వతం. కార్యకర్తలకు ఏ కష్టం వచ్చినా అండగా ఉంటామని అన్నారు. నాయకుల, కార్యకర్తల కోసం అహర్నిశలు కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ టిటిడి బోర్డు మెంబర్ యానాదయ్య, మాజీ సోషల్ వెల్ఫేర్ బోర్డు చైర్మన్ పులి సునీల్ కుమార్, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి పాకా సురేష్, రాష్ట్ర యువజన ఉపాధ్యక్షుడు షఫీ, రాష్ట్ర బీసీ కార్యదర్శి బసవరాజు, రాష్ట్ర మైనార్టీ కార్యదర్శి జాఫుల్లా, జిల్లా ఉపాధ్యక్షులు దాసరి శివప్రసాద్, బంగారు నాగయ్య యాదవ్, జిల్లా కార్యదర్శి రమేష్ రెడ్డి, మునిశేఖర్ రెడ్డి, మహిళా విభాగం స్టేట్ జాయింట్ సెక్రటరీ కృష్ణవేణి రెడ్డి, మహిళా నాయకురాలు వెంకట సుబ్బమ్మ, కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు, ముఖ్య నాయకులు జిల్లా మరియు నగర అనుబంధ విభాగాల అధ్యక్షులు, మహిళా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ బలోపేతానికి కృషి చేస్తా

## టిడిపి పరిశీలకులు గన్నేపాటి మల్లేష్



**కడప, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలకు సహాయ సహకారం అందించడమే కాకుండా పార్టీ అభివృద్ధికి పాటుపడతానని రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ గన్నేపాటి మల్లేష్ అన్నారు, టిడిపి పార్టీ కేంద్ర కార్యాలయం ఆయనను పులివెందుల నియోజకవర్గం లోని చక్రాయపేట మండలం పరిశీలికునిగా నియమించారు, ఈ సందర్భంగా పులివెందుల టిడిపి పార్టీ ఇంచార్జి బీటెక్ రవిని ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు, చక్రాయపేట మండలంలోని పార్టీ స్థితిగతులు నాయకులు కార్యకర్తల వివరాలను తెలుసుకున్నారు. మండల విషయాలపై చర్చించారు, ఆయనతోపాటు ఈ కార్యక్రమంలో రాష్ట్ర టీడీపీ కార్యదర్శి సీమన్, టిడిపి ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి టంకూరి రామాంజనేయులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్‌కు కృతజ్ఞతలు

## కెసికెపి వైస్ ఛైర్మెన్ గురవిరెడ్డి,

**చాపాడు మేజర్ న్యూస్ :** రాయలసీమ ప్రాంతం కడప జిల్లా కేసీ కాలువ ఆయకట్టు రైతులకు ఇరుకారు పంటలకు నీరు అందించాలనే పట్టుదలతో శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్,నందికొట్కూరు ఎమ్మెల్యే జయసూర్య తొ కలిసి ఈ నెల15వ తేదీన అలగనూరు బాలన్సింగ్ రిజర్వాయర్ ను సందర్శించారు. రిజర్వాయర్ నిర్మాణం అంచనా 36కోట్లు ఖర్చు అవుతుందని అందుకు గాను చంద్రబాబును నిన్నటి దినం తాడేపల్లిలో కలిసి అలగనూరు రిజర్వాయర్ కు 36 కోట్లు మంజూరు చేసి పూర్తి చేయుటకు కృషి చేయాలనీ అడగగ అడిగిన వెంటనే మాట ఇచ్చినందుకు సీఎంకు, ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ కు కేసీ కెనాల్ రైతాంగం మైదుకూరు ప్రజల తరపున కేసీ కెనాల్ ప్రాజెక్ట్ కమిటీ వైస్ ఛైర్మెన్ ద్వార్సల గురువిరెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

# డీసీసీ బ్యాంక్ రుణాలు రైతులు వెంటనే చెల్లించాలి

## జిల్లా డిప్యూటీ జనరల్ మేనేజర్ వై.ప్రతాప్ రెడ్డి

**అట్లూరు, మేజర్‌న్యూస్:** కడప జిల్లాలోని రైతులు వ్యవసాయం సాగు పనులు నిమిత్తం డీసీసీ బ్యాంకు ద్వారా రుణాలు పొందిన రైతులు తక్షణం రుణాలను చెల్లించి బ్యాంక్ అభివృద్ధికి సహకరించాలని జిల్లా డిప్యూటీ జనరల్ మేనేజర్ వై. ప్రతాపరెడ్డి. రైతులకు విజ్ఞప్తి చేశారు కడపలో డిసిసి బ్యాంక్ జిల్లా అధికారుల సమావేశం లో చేసిన తీర్మానాలు పై అధికారుల ఆదేశాలు మేరకు జిల్లాలోని 15 బ్రాంచ్ లలో రైతుల రుణాలు పేరుకుపోయి ఉన్నాయని ప్రత్యేకించి సిద్ధవటం,అట్లూరు, బద్వేలు. బ్రాంచ్‌లలో కోట్లాది రూపాయలు రుణాలు రికవరీ లేక నిలిచిపోయాయని తద్వారా కొత్త రుణాలు ఇచ్చేందుకు ఇబ్బందికరంగా ఉందని రైతులు గమనించి వెంటనే పాత రుణాలు చెల్లించి సహకరించాలని ఆయన తెలిపారు. అట్లూరు బ్రాంచ్ లో రైతుల క్రాప్ లోన్లు 8 కోట్ల 50 లక్షలు రూపాయలు రుణాలు ఉన్నాయని. అదేవిధంగా దీర్ఘకాలిక రుణాలు 1 కోటి 59 లక్షలు రూపాయలు రుణాలు ఉన్నాయని. మరో ఎస్టటీ రుణాలు 2 కోట్లు రూపాయలు రుణాలు ఉన్నాయని సుమారు 12 కోట్లు రూపాయలు పై బడి రుణాలు రికవరీ కావలసి ఉందని ఆయన తెలిపారు.

# ప్రకృతి వ్యవసాయంపై అవగాహన



**సింహాద్రిపురం మేజర్ న్యూస్.** వైఎస్ఆర్ కడప జిల్లా. సింహాద్రిపురం మండలం బలపనూరు, కోవరంగుట్టపల్లి, లోమడ, అనకాలమ్మ గూడూరు గ్రామపంచాయతీల లో చీనీ పంటల పైన రైతులకు ప్రకృతి వ్యవసాయ పద్ధతులపై అవగాహన ఇస్తున్నజిల్లా ప్రకృతి వ్యవసాయ ప్రాజెక్ట్ మేనేజర్ ప్రవీణ్ కుమార్ చీనీ ప్రధానంగా భూమి కాలి లేకుండా నవధాన్య సాగు చేసుకోవాలి వీటి వలన బూతాపం తగ్గును భూమి ఆరోగ్యంగా ఉంటుంది ప్రధాన పంట కు చీడ పీడలు రాకుండా ఉంటుంది చీనీలో ద్రవ జీవామృతం స్ప్రే చేసుకోవాలి వాటి వలన పురుగులు తెగుళ్లు రాకుండా మొక్క ఆరోగ్యంగా పెరుగును చెట్టు పాదాల్లో లైవ్ మల్చింగ్ చేసుకోవాలి వీటివల్ల కలుపు నివారణ జరుగును భూమి లో సూక్ష్మ జీవులకు ఆహారం అందించి ప్రధాన పంట ఆరోగ్యంగా పెరుగును పొలంలో జీవవైవిధ్యం పెరిగి పురుగుల ఉద్రుతి తగ్గించుకోవచ్చని, భూమి సార వంతం అవుతుందని తెలియచేసారు. ఈ విధంగా గ్రామంలోని చుట్టుపక్కల రైతులతో ప్రకృతి వ్యవసాయం చేయించాలని సూచనలు ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమం లో జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ ప్రవీణ్ కుమార్, నరసింహారెడ్డి, యూనిట్ మాస్టర్ ట్రైనర్ నాగసుబ్బ రాయుడు, ఐ వి రమణ మోడల్ మేకర్, యూనిట్ ఇంచార్జి లు ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# యోగ దినోత్సవాన్ని జయప్రదం చేయండి



**పోరుమామిళ్ల మేజర్ న్యూస్** పోరుమామిళ్లలోని స్థానిక స్త్రీ శక్తి భవనంలో ఎంపీడీవో భాస్కరరావు ఆధ్వర్యంలో బుధవారం ఉపాధ్యాయులు, మండల స్థాయి అధికారులు, ట్రైనర్లతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. అనంతరం ఎంపీడీవో మాట్లాడుతూ ఈనెల 21వ తేదీన ప్రపంచ యోగ దినోత్సవం పురస్కరించుకొని, యోగాంధ్ర కార్యక్రమాన్ని మన మండల స్థాయిలో విజయవంతం చేయాలని ఆయన కోరారు. మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాల లో, మండల స్థాయి కార్యాలయాల్లో యోగ దినోత్సవాన్ని పండుగ వలె జరుపుకోవాలని అని తెలిపారు. అలాగే పోరుమామిళ్ల పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో యోగా దినోత్సవం రోజున ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలన్నారు. కళాశాల మైదానాన్ని మండల స్థాయి అధికారులు ఎంపీడీవో, తాసిల్దార్, ఎంఈఓ తదితరులు పరిశీలించడం జరిగింది.

# శాస్త్రీయ పద్ధతుల ద్వారా జీవాల పెంపకంలో వ్యయం తగ్గించాలి



**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్:** శాస్త్రీయ పద్ధతుల ద్వారా జీవాల పెంపకంలో వ్యయం తగ్గించాలని కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ సిహెచ్ శ్రీనివాస ప్రసాద్ సూచించారు. బుధవారం స్థానిక పశు వైద్య కళాశాల ప్రొద్దుటూరు నందు పశు పోషణ విభాగం వారు జాతీయ మాంస పరిశోధనా సంస్థ హైదరాబాదు వారి సౌజన్యంతో జీవాల పోషణ మెలకువలు ఖనిజ లవణాల ప్రాముఖ్యత అను అంశంపై ఒకరోజు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ సిహెచ్ శ్రీనివాస ప్రసాద్ జీవాల మరియు పొట్టేలు పిల్లల పెంపకం ద్వారా రైతులు సంవత్సరం పొడవునా స్థిరమైన ఆర్థిక మరియు ఉపాధి హామీ పొందవచ్చని ఇందులో కొన్ని శాస్త్రీయ పద్ధతులను ఉపయోగించడం, ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవడం వలన పెట్టుబడి వ్యయం తగ్గించుకోవచ్చని సూచించారు. తరువాత పశుపోషణ విభాగం అధిపతి డాక్టర్ రమణారెడ్డి, డాక్టర్ రాజ కిషోర్, డాక్టర్ ఇందిర, డాక్టర్ త్రివేణి, డాక్టర్ జ్ఞాన చరిత, డాక్టర్ భార్గవి, డాక్టర్ విజయకుమార్ లు జీవాల పెంపకంలోని మెలకువలు వసతి, పోషణ, ఆదాయ వ్యయాలు, పథకాలు, వ్యాధులు, చికిత్స తదితర అంశాలపై రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రొద్దుటూరు భీమగుండం టంగుటూరు కొర్రపాడు పోట్లదుర్తి కమలాపురం పెద్దముడియం ప్రాంతాల నుంచి 30 మంది రైతులు పాల్గొన్నారు.

# బాల చిదంబరమయ్య కుటుంబానికి ఆర్థిక సాయం



**పులివెందుల మేజర్ న్యూస్** ప్రొద్దుటూరు ప్రోహిబిషన్ అండ్ఎక్సైజ్ స్టేషన్‌లో పీసీగా విధులు నిర్వహిస్తు గుండె పోటుతో ఆకస్మికముగా మరణించిన పి.బాల చిదంబరయ్య, సతీమణికి ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ డిప్యూటీ కమీషనర్, జయ రాజు, కడప జిల్లా, ప్రొహి బిషన్ అండ్ ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి కడప, ప్రోహిబిషన్ అండ్ఎక్సైజ్ సూపరింటెండెంట్ జయ రాజు కడప, ఉమ్మడి కడప జిల్లా ఆఫీసర్స్ అసోసియేషన్ ఉమ్మడి కడప జిల్లా కాన్స్టేబుల్ అండ్ హెడ్ కాన్స్టేబుల్ అసోసియేషన్ 1,50,500/- ఆర్థిక సాయాన్ని బుధవారం అందజేశారు.

# ఎమ్మార్పీఎస్ 31వ ఆవిర్భావ సభలో భాగస్వాములు కండి

## ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఉసురుపాటి బ్రహ్మయ్య మాదిగ




**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్:** ఎమ్మార్పీఎస్ 31 వ ఆవిర్భావ సభలో భాగస్వాములు కావాలని ఉసురుపాటి బ్రహ్మయ్య తెలిపారు. బుధవారం స్థానిక కొర్రపాడు రోడ్ లోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నందు ముఖ్య కార్యకర్తలు మరియు నాయకులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉసురుపాటి బ్రహ్మయ్య మాట్లాడుతూ జూలై 7వ తేదీన ఒంగోలు మున్సిపల్ ఆడిటోరియం నందు జరిగే మాదిగ మహా మేళా మరియు హెచ్చీసీఎం కాలేజీ దగ్గర నుంచి జరిగే ర్యాలీని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. 30 సంవత్సరాల మాదిగల ఆశ ఆకాంక్ష సుదీర్ఘ పోరాట లక్ష్యమైన ఎస్సీ వర్గీకరణ సాధించుకునేందుకు చేసిన మహోత్తర పోరాటంలో భాగస్వామ్యులైన సామాన్య కార్యకర్త నుండి అత్యున్నత స్థాయిలో వర్గీకరణ కొరకు శ్రమించిన ప్రతి ఒక్క మాదిగకు ఉద్యమకారులకు అభినందనలు తెలియజేస్తున్నారని, వర్గీకరణ అంశంలో తమ చిత్తశుద్ధిని చాటుకున్న ఆంధ్ర, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాలకు ధన్యవాదాలు తెలియజేస్తున్నానని, ఎమ్మార్పీఎస్ ఉద్యమం 1994లో మొదలై సుధీర్ఘంగా 30 ఏళ్ల పాటు జరిగిన తర్వాత వర్గీకరణ సాధించామని తెలియజేశారు. ఆంధ్రప్రదేశ్ దళిత సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు ఎల్లయ్య మాదిగ మాట్లాడుతూ ఎస్సీలకు కేటాయించిన నిధులు పూర్తిస్థాయిలో దక్కడం లేదని ప్రభుత్వాలు ఎవరికి కేటాయించిన నిధులను వారికే కేటాయించాలని పక్కదారి పట్టించడం సరికాదని తెలియజేశారు.. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు గడ్డం నరసింహులు మాదిగ జిల్లా మహిళా అధ్యక్షురాలు చెన్నమ్మ మరియు మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు రంగనాయకులు శ్రీను మరియు ఇతర కార్యకర్తలు పాల్గొన్నారు.

# గాంధీ కస్తూర్బా స్కూల్‌లో యోగాంధ్ర ప్రోగ్రాం



**బ్రహ్మంగారిమఠం మేజర్ న్యూస్** నేడు కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం నందు ప్రిన్సిపాల్ అనుష అధ్యక్షతన యోగాంధ్ర ప్రోగ్రాం నీ నిర్వహించడం జరిగింది. ఆయుర్వేదిక్ డాక్టర్ పల్లా.మహేష్ యోగ మాస్టర్ ట్రైనర్ పత్తి సురేష్ విద్యార్థినులకు యోగ మాసోత్సవల్లో భాగంగా యోగాసనాలపై అవగాహన కల్పిస్తూ యోగ ప్రోటోకాల్ ప్రోగ్రాం నిర్వహించడం జరిగింది. ఈ ప్రోగ్రాం నందు ఉపాధ్యాయులు,విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య



**కడప ఎడ్యుకేషన్ (మేజర్ న్యూస్)** నాణ్యమైన విద్యను అందించే ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలను చేర్చాలని కడప శివారులోని రాజీవ్ గృహకల్పలోని (21వ వార్డు) నగరపాలక మోడల్ ప్రైమరీ స్కూల్ ఉపాధ్యాయులు తల్లిదండ్రులను కోరారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎం.సులోచన రాణి ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు ఎన్వీ ప్రసాద్‌రెడ్డి, లక్ష్మీనారాయణమ్మ, జె.ఆనంద కుమార్, టి.సత్య నారాయణ, పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ సల్మాన్ ఖాన్, సిబ్బంది విజయ కలసి ఇంటింటికి వెళ్లి విద్య ఆవశ్యకతను వివరించారు. బీహార్, పశ్చిమ బెంగాల్ ప్రాంతాల నుంచి వచ్చి ఇక్కడ ఫ్యాక్టరీలో పని చేస్తున్న ఉద్యోగులు కూలీల విశ్రాంతి సమయమైనా సాయంత్రం వేళల్లో వెళ్లి బడి ఈడు పిల్లల తల్లిదండ్రులను పాఠశాలలకు పంపాలని కోరారు. ఉచిత పాఠ్య పుస్తకాలు, బ్యాగు, యూనిఫామ్, బెల్ట్, షూ, సాక్సులు, మధ్యాహ్నం పౌష్టికాహారం ప్రభుత్వం పిల్లలకు అందిస్తోందని అవగాహన కల్పించారు. పాఠశాలలో చేరిన ప్రతి విద్యార్థి అమ్మ అకౌంట్లో ' తల్లికి వందనం' పేరుతో ప్రభుత్వము రూ.15వేలు జమ చేస్తోందని తెలిపారు. అర్హత, అనుభవం కలిగిన ఉపాధ్యాయులు ఇక్కడ ఉన్నారని తెలిపారు. చక్కటి విద్యా బోధనతో పాటు విలువలు కలిగిన విద్యను అందిస్తామని పిల్లల తల్లిదండ్రులకు వివరించారు.

# వికసిత ఫౌండేషన్ అన్నదానం



**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్:** వలసాని స్వచ్ఛంద సేవా సంస్థ వారి సహకారంతో వలసాని శంకరయ్య యాదవ్, వారి కుమార్తె సుభాషిని పుట్టినరోజు సందర్భంగా బుధవారం వికసిత ఫౌండేషన్ శూలం లక్ష్మీదేవి చేతుల మీదుగా వికాస్ విహార్ దివ్యాంగులకు అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో లక్ష్మీకాంత్, ఉసేన్ పాల్గొన్నారు.

# దళితులంటే చిన్నచూపా?

## రాయలసీమ మహిళా సంఘం రాష్ట్ర కార్యదర్శి తస్లీమ్




**కడప ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్** సమాజంలో దళితులన్న, మహిళలన్న ఎందుకు ఇంత చిన్నచూపు చూస్తున్నారని, ఇది సరైన పద్ధతి కాదని, రాయలసీమ మహిళా సంఘం రాష్ట్ర కార్యదర్శి తస్లీమ్ అన్నారు, ఆర్టీవో ఆఫీస్ నందు దళిత గిరిజన హక్కుల పోరాట సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్షలను మూడవరోజు ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ స్వతంత్ర భారతదేశంలో దళితులకు మహిళలకు నిజమైన స్వాతంత్రం రాలేదని, పెత్తందారుల ఉక్కు పాదాల కింద దళితులు నలిగిపోతున్నారని, ప్రభుత్వాలు, అధికారులు చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారని, ఈ పద్ధతి మారాలని దళితులకు అన్యాయం చేస్తే చట్టం వారిని కఠినంగా శిక్షిస్తుందన్న భయం ఏమాత్రం లేదని ఆమె తెలిపారు. పాత కడప దళిత రైతుల విషయంలో వారు అగ్ర కులాల వారు దళితులను మనుషులుగా సైతం చూడటం లేదని వందల ఎకరాలు ఊర్లో ఉన్న వారు ఒకటిన్నర ఎకరా ఉన్న భూమిని కూడా ఆశపడి దానిని లాక్కోవటానికి ప్రయత్నిస్తున్నారని అధికార యంత్రాంగం ఇలాంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని దళితులకు న్యాయం చేయాలని ఆమె డిమాండ్ చేశారు దీక్షలో పాల్గొన్న వారు, ఓబులేసు దివాకర్ వీర సుబ్బయ్య వెంకటసుబ్బయ్య రాముడు, దీక్షలకు మద్దతు సంఘీభావం ప్రకటించిన వారు, సిపిఐ ఎంఎల్ ప్రిపరేషన్ జిల్లా కార్యదర్శి బందెల గోపయ్య ఓబయ్య ఏపీ హేతువాద సంఘం కన్వీనర్ సిఆర్వి ప్రసాద్, కార్యక్రమంలో దళిత గిరిజన హక్కుల పోరాట సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు వెంకటేష్ మడగలం ప్రసాద్, రాయలసీమ రైతు సంఘం జిల్లా కార్యదర్శి ప్రతాపరెడ్డి చిన్న సుబ్బయ్య చాంద్ బేగం, శోభారాణి పాల్గొన్నారు.

# మాదిగల ఐక్యతతో అభివృద్ధికి కలిసి కృషి చేద్దాం

## మండల ఎమ్మార్పీఎస్ ఇంచార్జ్. మాతయ్య బాబు మాదిగ పిలుపు



**కలసపాడు న్యూస్:** కడప జిల్లాలోని కలసపాడు మండలం నందు మాదిగలు అన్ని రంగాలలో వెనుకబడి ఉన్నారని వారి అభివృద్ధి ఎమ్మార్పీఎస్ లక్ష్మని కలసపాడు మండలం ఎమ్మార్పీఎస్ ఇన్చార్జి మాతయ్య మాదిగ పిలుపునిచ్చారు. మంగళవారం కలసపాడు మండ లంలోని తెల్లపాడు గ్రామ దళితవాడలో మాదిగల ఐక్య సమావేశం నిర్వహించారు ముఖ్యఅతిథిగా పాల్గొన్న మాతయ్య మాదిగ మాట్లాడుతూ మాదిగల విడగొడుతూ రాజకీయ నాయకులు దళితుల మధ్య చిచ్చు పెడుతూ మాదిగల ఐక్యతను దెబ్బతీస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు తెల్లపాడు మాదిగసహోదరుల సమావేశంలో మాదిగల వెనుకబాటు విద్యా ఉద్యోగ ఆర్థిక రాజకీయ రంగాలలో మాదిగలు వెనుకబాటుకు పాలకుల విధి విధానాలే కారణమని మాదిగలంతా అభివృద్ధి వైపు హక్కులను సాధించుకోవడమే ఆశయమని మాదిగల యొక్క ఐక్యతతోనే హక్కులు సాధించుకుంటామన్నారు ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ గ్రామపంచాయతీ అధ్యక్షుడిగా ఓ తిమోతి పల్లె ఓబులేసు ఉపాధ్యక్షుడు కే. కృష్ణపర్ కందుల ఓబులేసు కార్యదర్శులు ఓ సత్యం ఓ ప్రసన్న కే బద్రీనాథ్ ప్రచార కార్యదర్శి ప్రధాన కార్యదర్శి ఓ చందు ప్రధాన కార్యదర్శి ఓ మనోహర్ ఓ జయన్న కోశాధికారి కే శీను కమిటీ మెంబర్లు గ్రామస్తులు పాల్గొన్నారు


# జూన్ 21న జరిగే యోగా డేను విజయవంతం చేయాలి

## ఆర్జెడి నాగలింగారెడ్డి



**కడప ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్** ఎస్ కె ఆర్ ఎస్ కె ఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల (ఆటోనమస్), కడప. ఈరోజు కోటిరెడ్డి మహిళా కళాశాలకు ఆర్‌జెడి డాక్టర్ డి నాగలింగారెడ్డి విజిట్ చేశారు. ఇందులో భాగంగా గవర్నమెంట్ ప్రతిష్టాత్మకంగా జరుగు తున్న యోగాంధ్ర కార్యక్రమం గురించి విద్యార్థులకు అధ్యాపక బృందానికి జరుగుతున్న యోగాంధ్ర కార్యక్రమం గురించి ఆర్ జె డి గారు మోటివేషనల్ స్పీచ్ ఇచ్చారు, ఇందులో భాగంగా విద్యార్థులను సొంత పిల్లలుగా భావించి వారికి నైతిక విలువలతో కూడిన విద్యను అందించాలని వారికి క్రమశిక్షణ అలవాటు చేయాలని హితువు పలికారు. జూన్ 21న జరగబోవు యోగా డేను విజయవంతం చేయాలని కోరారు. ఇందులో ప్రిన్సిపల్ డాక్టర్ వి సలీం భాష అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఉద్యోగికి బదిలీ సర్వసాధారణం



**పోరుమామిళ్ల మేజర్ న్యూస్.** పోరుమామిళ్ల మండలం సిద్దవరం పాఠశాలలో ఇటీవల బదిలీ పై వెళ్లిన ఉపాధ్యాయులు పోలి రెడ్డి, మనోహర్, కె. ప్రశాంతి వీడ్కోలు సమావేశం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కె. సుబ్బమ్మ అధ్యక్షతన జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూఉపాధ్యాయులు పోలిరెడ్డి విద్యార్థుల విద్యాభి వృద్ధికి మాత్రమే కాకుండా పాఠశాల అభివృద్ధికి చేసిన కృషి అభినందనీయమన్నారు. ఉపాధ్యాయులుమనోహర్ విద్యా విషయకవి షయాలే కాకుండా ఇతర కార్యక్రమాలలో చేదోడు వాదోడుగా ఉండే వారని తెలియజేశారు. ఉపాధ్యాయురాలు కె. ప్రశాంతి పాఠశాలలో ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు చేసినకృషిని కొని యాడారు. ఉపాధ్యాయులు పోలిరెడ్డి, మనోహర్, ప్రశాంతిలను శాలువా, పూల మాల, బహుమతితో సన్మానించారు. కార్యక్రమంలో సమగ్ర శిక్ష అకడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ విజయభాస్కరుడు, సిద్దవరం హైస్కూల్ ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు కె. సుబ్బారెడ్డి, పి. వెంగల్ రెడ్డి, కె.గంగయ్య, పి.హరినాథరెడ్డి, సుమలత, చంద్రకుమార్, ఓబు లమ్మ, రామకృష్ణ, పుల్లయ్య, రాజగోపాల్, వారణాసి రవీంద్ర బాబు, పూర్వ విద్యార్థులు, విద్యార్థి నీ,విద్యార్థులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# పాఠశాలల్లో 'సంసిద్ధత'




**కడప ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్** రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ప్రాథమిక పాఠశాలల్లో 'సంసిద్ధత కార్య క్రమం నిర్వహించాలని విద్యాశాఖ ప్రణాళిక రూపొందించింది. వేసవి సెలవుల్లో చదువుకు దూరంగా గడిపిన బాలబాలికలు తిరిగి గాడిలో పడేలా వారి మానసికస్థితిని సిద్ధం చేసేందుకు ఈ కార్యక్రమాన్ని చేపట్టింది. మొత్తం 30 రోజుల ప్రణాళికను వాట్సప్లో ఉపాధ్యాయులకు విద్యాశాఖ అధికారులు పంపుతున్నారు. ఇందులో భాగంగా 1, 2 తరగతుల్లో ప్రతి రోజు ఒక కథ, ధ్వని ఆట, అక్షరాలతో ఆట, రాయడం, పాట-పద్యం అంశాలుగా రూపొందించారు. వీటి ద్వారా ఆహ్లాదకర వాతావరణం ఏర్పడి చిన్నారులు శ్రద్ధగా నేర్చుకునే అవకాశం ఉంటుంది. 3, 4, 5 తరగతులకు తెలుగు అక్షరమాలలోని అచ్చులు, హల్లులు, పదాలు నేర్చుకునేలా ఆటను రూపొందించారు. ఆంగ్లంలో 'ఐ యామ్' అని ఎవరికి వాళ్లు పరిచయం చేసుకోవడంతో మొదలు పెట్టి.. రోజుకు ఐదు చొప్పున శరీర భాగాలు, చెట్లు, పక్షులు, రంగుల పేర్లు,చిన్నచిన్న వాక్యాలు చెప్పించడం ద్వారా ఆంగ్లం అంటే భయం పోయేలా చేస్తారు. గణితంలో అంకెలతో మొదలు పెట్టి మూడు అంకెల సంఖ్యల వరకు రాయించడం, వాటి స్థానాల విలువలు తెలపడం వంటివి తొలుత నేర్చుకునేలా కార్యక్రమాన్ని రూపొందించారు.

# డిఎస్‌సి కీ విడుదల

**కడప ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్** 16,437 ఉద్యోగాల భర్తీకి నిర్వహిస్తున్న డీఎస్సీ-2025 పరీక్షలకు సంబంధించిన పలు పేపర్ల కీ, రెస్పాన్స్ షీట్లను పాఠశాల విద్యాశాఖ బుధవారం విడుదల చేసింది. టిజిటి -నాన్ లాంగ్వేజ్, స్పెషల్ ఎడ్యుకేషన్, పి జి టి స్కూల్ అసిస్టెంట్ గణితం అన్ని మాధ్యమాల కీ, రెస్పాన్స్ షీట్లను అందుబాటులో ఉంచనుంది. అభ్యర్థులు ఈ ప్రాథమిక కీపై తగిన ఆధారాలతో డీఎస్సీ వెబ్‌సైట్ %https://apdsc.apcfss.in%/ ద్వారా ఈ నెల 24లోగా అభ్యంతరాలు తెలియజేయాలని సూచించింది.

# దేవిరెడ్డి శంకర్ రెడ్డి 58వ జన్మదినోత్సవం

## డిఎస్ఆర్ యువసేన ఆధ్వర్యంలో దివ్యాంగులకు దుస్తుల పంపిణీ



**పులివెందుల మేజర్ న్యూస్** దేవిరెడ్డి శివశంకర్ రెడ్డి 58వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని, క్రిస్టియన్ లైన్ డేనియల్ ఆర్థిక సహాయంతో పులివెందుల పట్టణం వికలాంగుల కమ్యూనిటీ భవనంలో ఏర్పాటు చేసిన ఒక కార్యక్రమంలో 50 మంది దివ్యాంగులకు చాగలేటి భాస్కర్ చేతుల మీదుగా దుస్తులు పంపిణీ చేశారు. అంతకుముందు డిఎస్ఆర్ యువసేన ఆధ్వర్యంలో శంకర్ రెడ్డి జన్మదినోత్సవ కేక్ కట్ చేసి దివ్యాంగులకు అందించారు. తదనంతరం అర్కటవేముల డేనియల్ ఆధ్వర్యంలో రోడ్లపైన ఆకలితో అలమటిస్తున్న నిరాశ్రయులకు, యాచకులకు డిఎస్ఆర్ యువసేన సభ్యులు అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో చాగలేటి భాస్కర్, దివ్యాంగుల మున్సిపల్ కన్వీనర్ శీలం సునీల్ కుమార్, వికలాంగుల నెట్‌వర్క్ నాయకులు రఘునాథరెడ్డి, శివాజీ, ప్రభాస్, డిఎస్ఆర్ యువసేన కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# తహశీల్దార్ సంజీవరెడ్డికి సన్మానం



**దువ్వూరు, మేజర్ న్యూస్** : దువ్వూరుకు నూతనంగా బదిలీ పై వచ్చిన తహసిల్దార్ యేమిరెడ్డి సంజీవ రెడ్డిని ఎంపీపీ జయ చంద్రారెడ్డి, వైకాపా నాయకులు తహశీల్దార్‌ను సన్మానించారు. బుధవారం తహసిల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ వై.సంజీవరెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసిన వారిలో ఎంపీపీ కానాల జయ చంద్రారెడ్డి, సర్పంచులు దండు చెన్న రాయుడు, మంచాల రాజగోపాల్ రెడ్డి, పల్లెరామయ్య, రాజుపాలెం మహబూబ్ షరీఫ్, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జిల్లెల్ల నల్లగట్ల లక్ష్మిరెడ్డి, చిరిపిరెడ్డి నరసింహారెడ్డి, దాధన పద్మనాభరెడ్డి తహసిల్దార్‌కు అభినందనలు తెలిపారు.

## తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ పథకాలు చాలా మందికి వర్తించలేదు

### జడ్పిటిసి సభ్యులు తమ్మిశెట్టి బాలయ్య





**ఎర్రగుంట్ల మేజర్ న్యూస్:** ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ పథకాలు అర్హులైన వారందరికీ అందలేదని నానా రకాల నిబంధనలు పెట్టి అర్హులకు ఈ పథకాలను వర్తింప చేయలేదని ఎర్రగుంట్ల మండలం జడ్పిటిసి సభ్యులు తమ్మిశెట్టి బాలయ్య తెలియజేశారు. బుధవారం ఎర్రగుంట్ల మండలం పరిషత్ కార్యాలయంలో సభ భవనం నందు మండల సర్వసభ్య సమావేశం జరిగింది ఈ సమావేశానికి ఉప మండల అధ్యక్షులు మల్లు వెంకట మోహన్ రెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా జెడ్పిటిసి సభ్యులు తమ్మిశెట్టి బాలయ్య మాట్లాడుతూ అమలు చేస్తున్న పథకాలు పలు రకాల నిబంధనలు పెట్టి అర్హులకు అందుకున్న చేస్తుందని తెలియజేశారు. అర్హులైన వారందరికీ ప్రభుత్వ పథకాల అందేలా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని ఆయన సూచించారు. అలాగే గ్రామాలలో సమస్యలు లేకుండా చూడాలని ప్రజా సమస్యలపై దృష్టి పెట్టాలని తెలియజేశారు. తర్వాత మండల పరిధిలోని వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు వారి శాఖల పరమైన అభివృద్ధి నివేదికలను రాష్ట్ర జరుగుతున్న అభివృద్ధి పనుల పైన పథకాల పైన ప్రజా ప్రతినిధులు వివరించారు. ఈ ఎంపీడీవో వెంకటరమణయ్యతో పాటు ,ఎంపీటీసీలు సర్పంచులు, మండల స్థాయి అధికారులు, కార్యాలయ సిబ్బంది , పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## ఉపాధి పనులపై సమీక్షా సమావేశం

### ఏపీఓ లక్ష్మీనారాయణ ...ఈసీ ఇందిరా ప్రియాంక




**దువ్వూరు, మేజర్ న్యూస్ :** మండలంలోని మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పనులపై ఉపాధి హామీ సిబ్బందికి సమీక్ష సమావేశం నిర్వహించినట్లు మండల ఉపాధి హామీ ఎపిఓ లక్ష్మీనారాయణ, ఈసీ ఇందిరా ప్రియాంకలు పేర్కొన్నారు. స్థానిక ఉపాధి హామీ కార్యాలయం ముందు మండలంలోని ఫీల్డ్ అసిస్టెంట్లు, ఉపాధి సిబ్బందితో సమావేశం నిర్వహించి ఈ సందర్భంగా లక్ష్మీనారాయణ, ప్రియాంకలు మాట్లాడుతూ, శ్రామికుల సమీకరణ, సరాసరి వేతనం, పశువుల నీటితోట్ల నిర్మాణం, ఇంకుడు గుంతలు నిర్మాణం, పంట కుంటల నిర్మాణం మొక్కలు నాటే కార్యక్రమం మొదలగు అంశాలపై చర్చిం చటం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో ఉపాధి హామీ టెక్నికల్ అసిస్టెంట్లు,ఫీల్డ్ అసిస్టెంట్లు ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు

## పొలం పిలుస్తోంది కార్యక్రమంలో జీవామృతం మొక్కకు ప్రాణం



**పులివెందుల మేజర్ న్యూస్** పులివెందుల మండలంలోని ఈ కొత్తపల్లి గ్రామపంచాయతీలో మండల వ్యవసాయ అధికారి చెన్నారెడ్డి మాట్లాడుతూ ఈరోజు ఈ గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా చంటిమిరెడ్డి రవీంద్రారెడ్డి పొలంలో భూమి సారవంతం పెరిగేదానికోసం ప్రకృతి వ్యవసాయ విధానాలలో (పీఎండిఎస్) నవధాన్యాల పద్ధతి ద్వారా అన్ని రకాల విత్తనాలను ఖాళీగా ఉన్న భూముల్లో విత్తిన విధానాన్ని పరిశీలించడం జరిగింది ఈ విధానం ద్వారా అన్ని రకాల విత్తనాల మొక్కల వేర్ల నుండి భూమికి కావలసిన పోషకాలు అన్నీ కూడా అందిస్తాయని అన్నారు అదేవిధంగా మొక్కలు పూత దశకు వచ్చిన తర్వాత భూమిలోకి కలయదున్నడం ద్వారా రైతుకు ఎరువుల అవసరం తగ్గి పెట్టుబడిని తగ్గించుకుని భూమి సారవంతం పెంచుకోవచ్చని రైతులకు తెలియజేశారు. మాస్టర్ ట్రైనర్ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ అరటి పొలానికి మొక్కకు కావాల్సిన పోషకాల కోసం జీవామృతం తయారీ అక్కడే డెమోగా చేసి రైతులకు చూపించడం జరిగింది ఈ జీవామృతం తయారీ విధానం 200 లీటర్ల డ్రమ్ము తీసుకు 10 లీటర్ల మూత్రం, 10 కేజీల పేడ,రెండు కేజీల పప్పు దినుసుల పిండి,నల్లబెల్లం గుప్పెడు పుట్ట మట్టి కలిపి ఉదయం సాయంత్రం కర్ర సహాయంతో తిప్పాలి వారం రోజులకు తవారవుతాది వాటిని మన పొలానికి పారించవచ్చు పది శాతం నీటిలో కలుపుకొని పిచ్చికారి చేయవచ్చు అన్ని రకాల పంటలకు మొక్కకు కావలసిన అన్ని రకాల పోషకాల కోసం ఉపయోగపడుతుందని అన్నారు. అదేవిధంగా రైతు సేవ కేంద్ర అసిస్టెంట్స్ కి రోజువారి పనితీరును ఏ విధంగా ఉండాలన్నది నిషా నిర్దేశించిన ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మోడల్ మేకర్ యామిని లత, డిజిటల్ సుభహాన్,బి ఆర్ ఎస్ కె అసిస్టెంట్స్, ఇంటర్నల్ కమ్యూనిటీ రిసోర్స్ పర్సన్స్ రైతులు హాజరు కావడం జరిగింది

## పలువురు కాంగ్రెస్‌లో చేరిక

### పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన తులసిరెడ్డి



**వేంపల్లె మేజర్ న్యూస్:** పులివెందుల నియోజకవర్గంలోని పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరారు. బుధవారం స్థానిక తులసి రెడ్డి నివాస గృహంలో వీరిని కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. చక్రాయపేట మండలానికి చెందిన ఆంజనేయులు నాయక్, రమణారెడ్డి, నరేంద్ర, ద్వారకనాథ్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి రామాంజనేయ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. రాష్ట్రాభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యమని, రాహుల్ గాంధీ ప్రధాని అయితేనే ప్రజలు, రైతులు సుభిక్షంగా ఉంటారని వివరించారు.

## యోగ చేయండి ఆరోగ్యంగా ఉండండి

### యోగ గురుజి వెంకటరామిరెడ్డి

**పులివెందుల మేజర్ న్యూస్** మానవ జీవితంలో ఆరోగ్యవంతులుగా నిలవాలంటే యోగ ఆసనాలు చేయండి ఆరోగ్య వంతులుగా జీవించండి అని యోగ గురుజి వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా బుధవారం భారత ప్రధాని. నరేంద్ర మోడీ పిలుపు మేరకు 11 వ అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించు కొని యోగాంధ్ర ప్రదేశ్ కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ కమిషనర్ రాముడు ఆదేశానుసారం యోగా గురువు వెంకట రామిరెడ్డి స్థానిక మున్సిపల్ కార్యాలయం నందు ఏర్పాటు చేసిన ఉచిత యోగా శిక్షణా కార్యక్రమం లో భాగంగా పురపాలక సిబ్బందికి యోగా గురించి తెలియ చేస్తూ ఉచిత యోగా శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. అనంతరం మున్సిపల్ సిబ్బంది చేత యోగా ఆసనాలు వేయించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## వైసిపి దృశ్యమాలిక పుస్తకావిష్కరణ



**పెండ్లిమర్రి,, మేజర్ న్యూస్** మండల కేంద్రమైన పెండ్లిమర్రిలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ మాచవరం రమణా రెడ్డి ఆధ్వర్యంలో జగనన్న అంటే నమ్మకం, చంద్రబాబు అంటే మోసం దృశ్యమాలిక పుస్తకాన్ని ఆ పార్టీ నాయకులతో కలిసి ఆవిష్కరించారు. కార్యక్రమంలో పార్టీకి చెందిన నాయకులు, మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి : వైసీపీ నేతలు




చెన్నూరు మేజర్ న్యూస్: కూటమి ప్రభుత్వం వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని వైసీపీ మండల కన్వీనర్ జి.ఎన్. భాస్కర్ రెడ్డి,ఎంపీపి చీర్ల సురేష్ యాదవ్ అన్నారు.వైసీపీ అధ్యక్షుడు,మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి,జిల్లా అధ్యక్షుడు పి.రవీంద్రనాథ్ రెడ్డి, కమలాపురం నియోజకవర్గ ఇంచార్జి పి.నరేన్ రెడ్డి ఆదేశాల మేరకు బుధవారం చెన్నూరులో వైసీపీ నాయకులు వైఎస్ "జగన్ అంటే నమ్మకం చంద్రబాబు అంటే మోసం" వెన్నుపోటు అనే పుస్తకాన్ని పార్టీ నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చంద్రబాబు సంపద సృష్టించడం లేదని రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టేస్తున్నారన్నారు.విద్య వైద్య వ్యవసాయ రంగాలు నిర్వీరమయారన్నారు.వైసిపి ప్రభుత్వం హయాంలో వైయస్ జగన్మోహన్ రెడ్డి రైతుల సంక్షేమానికి,పేదల ఆరోగ్యానికి పెద్దపీట వేశారన్నారు.పుస్తకం ద్వారా గడిచిన ఏడాది పాలనా కాలంలో రాష్ట్ర ప్రజలకు వెన్నుపోటు పొడిచిన కూటమి ప్రభుత్వం ఈ ఏడాది కాలంగా వ్యవస్థల నిర్వీర్యం నుంచి ప్రజాస్వామ్య విధ్వంసం వరకు ఈ పుస్తకంలో ప్రతీ అంశం పొందుపర్చినట్టు తెలిపారు. ప్రస్తుత ప్రభుత్వం వైసిపి నేతలపై దాడులు,కేసులతోనే పరిపాలిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా విభాగ నాయకురాలు భాగ్యమ్మ,ఎంపిటిసి దుంప నాగిరెడ్డి,సర్పంచ్ తుంగా చంద్ర యాదవ్ సొంట్టం నారాయణరెడ్డి,మండల యువజన విభాగ అధ్యక్షుడు నిత్య పూజయ్య,ఉపాధ్యక్షులు కార్తీక్ రెడ్డి,రవీంద్రారెడ్డి,అల్లీ శ్రీరామూర్తి, మైనారిటీ నాయకులు అశ్రత్,అన్వర్ బాషా,వారిస్,శివయ్య యాదవ్, కళ్యాణ్,దేవగుడి భాస్కర్ రెడ్డి,శ్రీనివాసరాజు, జగన్నాథం కార్యకర్తలు పాల్గొన్నారు.

## 645 మందికి తల్లికి వందనం డబ్బులు పడలేదు


### జడ్పీటీసీ శివప్రసాద్ రెడ్డి

**చక్రాయపేట మేజర్ న్యూస్:**చక్రాయపేట మండల పరిధిలో అర్హులైన 645 మందికి తల్లికి వందనం పథకం కింద వీరీ ఖాతాల్లో డబ్బులు పడలేదని జడ్పీటీసీ సభ్యుడు శివ ప్రసాద్ రెడ్డి అన్నారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈ విషయంపై సం బంధిత అధికారులతో మాట్లాడితే 10 ఎకరాల భూమి ఉందని తెలిపారన్నారు. వీరిలో ఏ ఒక్కరికీ రెండు ఎకరాలకు మించి భూమి లేదని, వీరి పేర్ల మీద 10 ఎకరాల భూమి చూపిస్తుందని రెవెన్యూ అధికారులు చెప్పడం పట్ల ఆశ్చర్యాన్ని వ్యక్తం చేశారు. అర్హత కలిగినప్పటికీ భూమి ఎక్కువ ఉన్నట్లు అనర్హులుగా ప్రకటించి, తల్లికి వందనం పథకాన్ని వర్తించకుండా చేయడం దారుణం అన్నారు. గత వైకాపా ప్రభుత్వంలో అమ్మఒడి పథకం కింద వీరందరి ఖాతాల్లో డబ్బులు పడ్డాయన్నారు. ఉన్నత అధికారులు గుర్తించి తగిన న్యాయం చేయాలని కోరారు.

# యోగేంద్ర 2025 ఏర్పాట్లు విధి విధానాలపై చర్చ

### హాజరైన ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి





**పులివెందుల మేజర్ న్యూస్** యోగాంధ్ర 2025 ఏర్పాట్లపై కీలక సమావేశంలో ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి హాజరయ్యారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఈ నెల 21న ఎంతో ప్రతిష్టత్మకంగా విశాఖపట్నంలో నిర్వహిస్తోన్న అంతర్జాతీయ యోగా దినోత్సవంలో భాగంగా విశాఖపట్నం బిజెపి కార్యాలయంలోకూటమి ముఖ్యనాయకులతో జరిగిన సమీక్షలో ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి టిడిపి నాయకులుఆధ్వర్యంలో నిర్వహించారు. సమీక్షలో వాలంటీర్స్ విధులు, విధి విధానాలపై చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఆధ్యక్షుడు పరశురామ రాజు, ఎక్స్ ఎమ్మెల్సీ పివిఎన్ మాధవ్ , టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి శ్రీ మద్దిపట్ల సూర్యప్రకాష్, టిడిపి రాష్ట్ర ఆర్గనైసింగ్ సెక్రటరి శ్రీ నాదెండ్ల బ్రహ్మం చౌదరి, ఎస్ఏఏపి ఛైర్మన్ అనిమిని రావినాయుడు, డిసిఎంఎస్ ఛైర్మన్, జయప్రకాష్, సివిల్ సప్లయస్ డైరెక్టర్ శ్రీ శివదత్తు, తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగల ఆనంద్, విజయనగరం పార్లమెంట్ తెలుగు యువత ఆధ్యక్షుడు వేమిలి చైతన్య బాబు, బిజెపి రాష్ట్ర సెక్రటరి కాశీ విశ్వనాథ రాజు ఇతర కూటమి నాయకులు పాల్గొన్నారు.

# ఐసీఎల్ కార్మికులతో కలెక్టర్ చర్చలు



**కడప - మేజర్ న్యూస్** వైఎస్ఆర్ జమ్మలమడుగు నియోజక వర్గంలోని యర్ర గుంట్లలోని ఇండియన్ సిమెంట్స్ లిమిటెడ్ ప్లాంట్‌లో కార్మికులు మరియు సంస్థ నిర్వహణ మధ్య ఇటీవల ఏర్పడిన విభేదాల పరిష్కారానికి చర్చలు జరిపిన జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి సమస్యను పరిష్కరించారు. వివరాల్లోకి వెళితే... ఎర్రగుంట్లలోని ఇండియన్ సిమెంట్ లిమిటెడ్‌లో రెండు ప్లాంట్ల మధ్య యాజ మాన్యానికి కార్మికులకు మధ్య ఉన్న సమస్యల పరిష్కారానికి బుధ వారం కలెక్టర్ ఇరు వర్గాలతో చర్చలు నిర్వ హించారు. ఈ చర్చల్లో ఉభయ పక్షాలు కలసి కట్టుగా పాల్గొని, పరస్పర అంగీకారంతో అన్ని సమస్యలను సఖ్యత పూర్వకంగా పరిష్కరించుకున్నట్లు తెలుస్తోంది. ప్లాంట్‌లో నిలిచిపోయిన పనులు తిరిగి ప్రారంభమయ్యాయి. సంస్థ కార్యకలాపాలు ఇప్పుడు సాధారణ స్థితికి చేరుకున్నాయని జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి తెలిపారు.

# ప్రమాదకరమైన గుంతలు

### ఇబ్బందులు ఎదుర్కొంటున్న జనాలు

### ఆల్ ఇండియా హ్యూమన్ రైట్స్ సభ్యులు



**పోరుమామిళ్ల మేజర్ న్యూస్** పోరుమామిళ్ల పట్టణంలో రెడ్డినగర్, ఆదిఆంధ్రాపాలెం, ఎస్టీ కాలానివాసులు ఎటు వెళ్లినా ఆగుంతల్లో నుంచి వెళ్లి ప్రమాదాల బారిన పడుతున్నారని ఆల్ ఇండియా హ్యూమన్ రైట్స్ చీఫ్ గంగన్న సెక్రెటరీ ఫణిరావు లు పేర్కొన్నారు. అనంతరం వారు మీడియా సమావేశంలో మాట్లాడుతూ పోరుమామిళ్ల పట్టణంలోని రంగసముద్రం పంచాయతీలోని మెయిన్ రోడ్డు, పెట్రోల్ బంక్ ప్రక్కన ఎస్టి కాలనీ పోయే దారిని పరిశీలించడంజరిగిందన్నారు. అడుగు, అడుగుకు గుంతలు ఏర్పడి ప్రమాద తరంగా మారాయన్నారు. ప్రతినిత్యం వందలాది మంది విద్యార్థులు,ప్రజలు,అధికారులు,ప్రజాప్రతినిధులు వివిధ వాహనాలలో, స్కూలుకు వెళ్లేబస్సులు ప్రయాణం చేస్తుంటాయన్నారు. కారణం ఈ రహదారికి ఇరువైపులా పెద్ద పెద్ద భవనాలు నిర్మించి ఎత్తుగా మట్టి పోసి ఉండటం, మరుగుదొడ్ల నీరు, మురికి నీరు,కుళాయిల నుండి వచ్చే నీళ్ళు రోడ్డుపై కి వదిలియడంతో నీరంతా రోడ్డుపై చేరి పెద్ద గుంతలు ఏర్పడినేడుఅందరికి ప్రాణసంకటంగామారిందన్నారు. వర్షం నీరు నిల్వ ఉండి పెద్ద గుంతలు ఏర్పడ్డాయన్నారు. రోడ్డులో కనీసం పాదచారులు కూడా నడిచే పరిస్థితి లేదన్నారు. ఈ రోడ్డులో స్కూల్ బస్సులు,ఆటో లు,ఇంటి నిర్మాణం కు మెటీరియల్ తెచ్చేందుకు లారీలు,భారీ వాహనాలు నిత్యం తిరుగుతుంటాయన్నారు. కొద్ది నెలల నుండి ఇదే స్థితిలో ఉందన్నారు. ఎనిమిదినెలలక్రితం ఆలిండియా హ్యూమన్ రైట్స్ చీఫ్ గంగనన్న, సెక్రెటరీ ఫణి రావు కోర్టు ను ఆశ్రయించడం జరిగిందన్నారు. బద్వేల్ కోర్టుజడ్జి రెవెన్యూ అధికారులకు,ఆర్ అండ్ బి అధికారులకు నోటీసులు జారీ చేసి,కోర్టుకు పిలిపించడం జరిగిందన్నారు.దీంతో అధికారులుత్వరగారోడ్డుకు మరమ్మతులుచేసి, అందరికిసౌకర్యవంతంగా చెస్తామని రాతపూర్వకంగా కోర్టుకు తెలియజేశారన్నారు. కానీ సంవత్సరం దాటినా వారు కోర్టు కు రాసిచ్చిన విన్నపాన్ని మరచిపోయి మరమ్మతులు చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్నారు. ఇప్పటికైనా తమ తప్పులు తెలుసు కొని త్వరగా ఈ రోడ్డుకు మరమ్మతులు చేయాలని,లేని పక్షంలో కడప జిల్లాకలెక్టర్, మరల కోర్టుకు ఫిర్యా దుచేస్తామన్నారు.

# 19న స్టేట్ గెస్ట్ హౌస్‌లో పాత్రికేయులకు యోగా శిక్షణ

### జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి

కడప - మేజర్ న్యూస్ కడప లోని స్టేట్ గెస్ట్ హౌస్ నందు ఈ నెల 19వ తేదీన ప్రత్యేకించి ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు, డెస్క్ జర్నలిస్టులు, వారి కుటుంబ సభ్య లకు యోగా కార్యక్రమం నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ డా శ్రీధర్ చెరుకూరి బుధవారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా సంస్థలకు సంబంధించిన జర్నలిస్టులు, డెస్క్ జర్నలిస్టులు, వారి కుటుంబ సభ్యులు హాజరై .. పాత్రికే యుల యోగ శిక్షణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. సమయం :ఉదయం 6 గం నుండి 8 గంల వరకు..

# నేడు కలసపాడు మండల సర్వసభ్య సమావేశం

**కలసపాడు మేజర్ న్యూస్:** కలస పాడు మండలం పరిషత్ కార్యాలయం నం దు నేడు గురువారం ఉదయం 10.30 గం టలకు మండల సర్వసభ్య సమావేశం ఏర్పా టు చేయడమైనదనీ మండల అభివృద్ధి అధికారి మహబూబ్‌బీ తెలిపారు. ఈ సమా వేశం మండల పరిషత్ సభభావనం నందు కలసపాడు మండలాధ్యక్షులు బోధన బోయిన నిర్మలాదేవి అధ్యక్షతన జరుగు ను, మండల సర్వసభ్య సమావేశం నకు మండలము లోని ప్రభుత్వ అధికారులు మరియు 13 గ్రామ పంచయాతీల కార్యదర్శులు ప్రజా ప్రతి నిధులు 13 గ్రామ పంచాయతీల ఎంపీటీసీ లు సర్పంచులు కోఆప్షన్ మేంబర్ , మరియు ప్రభుత్వ అన్ని శాఖలకు సంబందించిన అధి కారులు తమ శాఖకు సంబందించిన వివ రాలు రికార్డులతో తప్పక హాజరు కావల సినదిగా మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి మహబూబ్ బీ కోరడమైనది. ప్రతి ఒక్కరూ సమయపాలన పాటించాలి.

# వ్యవసాయ అభివృద్దే పొలం పిలుస్తోంది ప్రధాన లక్ష్యం

### మండల వ్యవసాయ అధికారి ఎం సరస్వతి



**కమలాపురం మేజర్ న్యూస్** కమలాపురం మండల పరిధిలోని గొల్లపల్లి మరియు జంబాపురం గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని నిర్వహించిన మండల వ్యవసాయ అధికారి ఎం సరస్వతి. ఆమె మాట్లాడుతూ వ్యవసాయ అభివృద్దే పొలం పిలుస్తుంది కార్యక్రమం ప్రధాన లక్ష్యం అని అన్నారు ఖరీఫ్ సీజన్లో సాగు చేసే వరి, మినుము పంటలపై అవ గాహన కల్పించడం జరిగింది. భూసార పరీక్షల ప్రాముఖ్యతను వివరించి ప్రతి రైతు సేంద్రీయ వ్యవసాయం వైపు మొగ్గు చూపా లని తెలియజేశారు. రైతులు వాడే రసాయనిక ఎరువులలో నత్రజని భాస్వరం పొటాష్ మాత్రమే ఉండడము సూక్ష్మ పోషకాలు లేకపోవడం దీర్ఘకాలంగా సూటి ఎరువుల మీద పూర్తిగా ఆధారపడి సాగు చేయడం వల్ల నేలలో సూక్ష్మ పోషకాల పరిమాణము క్రమంగా క్షీణిస్తున్నాయని తెలియ జేశారు. జింకు ఇనుము బోరాన్ లోపాలు ఎక్కువగా కనిపిస్తున్నాయని తెలియజేశారు. మేలైన రకాలను ఎంపిక చేసుకోవాలని, విత్తన శుద్ధిని తప్పక పాటించాలని తెలియ జేశారు. కార్యక్రమంలో వెటర్నరీ డాక్టర్, మల్లికార్జున్ రెడ్డి గ్రామ వ్యవసాయ సహాయ కుడు మహేష్ రైతులు పాల్గొన్నారు.

# రైతు సేవా సమితి దూవ్వురు మండల కార్యవర్గం ఎంపిక

### జిల్లా అధ్యక్షులు ఏ.వి. రమణ



**దువ్వూరు, మేజర్ న్యూస్ :** కడప జిల్లాలో 2022 సంవత్సరం నుండి గత మూడు సంవత్సరాలుగా ఏ రాజకీయ పార్టీకి అనుబంధం గా లేకుండా స్వతంత్రంగా రైతు సేవా సమితి పేరుతో జిల్లాలో రైతుల, ప్రజా సమస్యల పైన ప్రజా ఉద్యమాల ద్వారా సమస్యల పరిష్కారం కోసం కృషిచేస్తున్నది అని జిల్లా రైతు సేవా సమితి అధ్యక్షులు ఏవి రమణ పేర్కొన్నారు. బుధవారం దువ్వూరు మండలంలో కార్యక్రమాల నిర్వహణ కోసం నూతన కార్యవర్గం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రైతు సేవా సమితి నాయకత్వ బాధ్యతలను దువ్వూరు మండల శాఖ అధ్యక్షులుగా అర్ధాకుల కృష్ణయ్య, కార్యదర్శిగా కటారు రాఘవేంద్రకు బాధ్యతలు అప్పగించినట్లు రైతు సేవా సమితి జిల్లా అధ్యక్షులు ఏవి.రమణ, మైదుకూరు నియోజకవర్గ నాయకులు రామ్మోహన్ తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్నీ ఉన్న అల్లుడు నోట్లో శని అనే విధంగా ఆంధ్ర ప్రదేశ్ ఉమ్మడి రాష్ట్రంగా ఉన్నప్పుడు గానీ, విడిపోయి ప్రస్తుత ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాన్ని పాలించినది,పాలిస్తున్నది రాయలసీమ రాజకీయ నాయకులైన రాయలసీమ అన్నీ రంగాలలో వెనుకబడి ఉన్నదని,తాగు, సాగునీటి వనరులలోగాని, ఉపాధి పరిశ్రమలకు గాని రాయలసీమలో వనరులు ఉన్న రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు రాయల సీమ ప్రాంతానికి నిధుల కేటాయింపులో చేసిన నిర్లక్ష్యమే రాయలసీమ వెనుకబాటుకు కారణమని ఇప్పటికే మద్రాస్ నుంచి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విడిపోయి నప్పుడు నష్టపోయినదని, తెలంగాణ నుంచి ఆంధ్రప్రదేశ్ వి డిపోయి నప్పుడు కూడా రాయలసీమకు ప్రత్యేక హెూదా కల్పించి అభివృద్ధి చేస్తామని చెప్పి ఇప్పటివరకు ఎటువంటి హెూదా కల్పించకుండా నిధులు కేటాయించకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని, ఇప్పటికైనా రాయల సీమ ప్రాంతంలోని ప్రజలందరూ రాజకీయాల కతీతంగా రాయల సీమ కోసం ఉద్యమించకపోతే నష్టపోతామని ఈ పరిస్థితుల్లో కడప జిల్లాలో రైతు సేవాసమితి ఆధ్వర్యంలో సంవత్సరాల తరబడి పెండింగ్లో ఉన్న సాగు, తాగునీటి ప్రాజెక్టుల కోసం, ఉపాధి పరిశ్రమల కోసం ఉద్యమాలు నిర్వహిస్తున్న రైతు సేవా సమితి రాయలసీమ అభివృద్ధి కోసం రాయలసీమలో ప్రజా సంఘాలు నిర్వహిస్తున్న కార్యక్రమాలను కూడా కడప జిల్లాలో రైతు సేవా సమితి నిర్వహిస్తుం దని నేటి నుంచి రైతు సేవాసమితి కార్యక్రమాల దువ్వూరు మండల నిర్వహణ బాధ్యతలు అర్ధాకుల కృష్ణయ్య, కటారు రాఘవేంద్ర ఆధ్వ ర్యంలో నిర్వహించబడతాయని వారు తెలిపారు.